
# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 23, అక్టోబర్ 2024 | 16 పేజీలు




## కొనుగోలు కేంద్రాల్లోనే పంట విక్రయించాలి



9లో.. కలెక్టర్ పమేలా సత్పతి

# పత్తి రైతు నోట మట్టి..

# అధికారుల రాజ్యం..

# దళారుల బోజ్యం..





ఈ మార్కెట్‌లో అంత సిండికేట్ వ్యాపారం..

మావోయిస్టు మాజీ రాష్ట్ర నేతను.. నిట్టనిలువున దోచుకున్న ఆడ్తివ్యాపారి..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: అతివృష్టి, అనావృష్టిల వల్ల ప్రతియేట రైతన్నలకు ఎన్ని ఎదురుదెబ్బలు తగిలిన ఎందుకో.. పత్తి పంట అంటే ప్రేమ. అయిన వారి రక్తాన్ని చెమటగా మార్చి పత్తి పంటలు పండించి, నిలువున అప్పుల ఊబిలో కురుకుపోయి, అంతంత మాత్రంగా అందించివచ్చిన పత్తి పంటను జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌కు వారి అవసరాల నిమిత్తం అమ్ముకోవడానికి పత్తి మార్కెట్‌కు వస్తే.. ఇక్కడ అధిక శాతం ఆడ్తిదారులు, ఖరీదుదారులు ఒక్కరే కావడం, దీనికి తోడు అంత సిండికేట్‌గా మారి, 5-10 క్వింటాళ్ల వరకు బయట వ్యవసాయ మార్కెట్‌ల కంటే క్వింటాల్‌కు 2-3 వందల ధరలు పెంచి రైతులను ఆశల పల్లకిలో ఊరేగించి, మార్కెట్‌కు వచ్చేలా వారి దళారులతో వ్యాపార వర్గాలు శ్రీకారం చుడతారు. 1-2 రోజులు ధరలు పెంచి, మురిపించి.. మైమరిపించి, ఒక్కసారిగా రైతులను నిలువెత్తున దోచుకుంటూ, పత్తి రైతుల నోట మట్టి కొడుతున్న నిత్య సంఘటన దక్షిణ భారతదేశంలోనే రెండోవ కాటన్ మాడల్ మార్కెట్‌గా పేరుగాంచిన, కరీంనగర్ జిల్లా జమ్మికుంట వ్యవసాయ కాటన్ మార్కెట్‌లో పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. గత రెండు సంవత్సరాలుగా నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం నుండి నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 10మాసాలుగా గడిచినప్పటికి, మార్కెట్ పాలకవర్గాన్ని నియామకం చేయకపోవడం పట్ల సర్వత్ర నిరసనలు వ్యక్తం అవుతున్నాయి.

2 లో..

## కాంగ్రెస్ నాయకుని హత్య

- ఉలిక్కిపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలు
- హత్యపై కోపోద్రికులైన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి
- కాంగ్రెస్ కార్యకర్తలు ధర్నాలో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి
- ధర్మపురి ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్, ఎస్పీ అశోక్‌కుమార్ ధర్నా విరమణకు తీవ్ర ప్రయత్నం
- టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి ఫోన్
- కాంగ్రెస్‌పార్టీపై జీవన్‌రెడ్డి అసహనం
- జగిత్యాల మార్కెట్ కమిటీ చైర్మన్‌కై ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి గంగారెడ్డి పేరు ప్రతిపాదన
- సుపారి హత్యనా,పాతకక్షల రాజకీయ కోణమా....?
- పోలీస్ విచారణలో తెలియాల్సి ఉంది.



హత్యకు గురైన వ్యక్తి



నిందితుడు



2 లో..



## రెండు విడుతలుగా 29 వరకు క్రాస్ ఎగ్జామినేషన్

మంతని, ప్రభాతవార్త : మేడిగడ్డ వైపల్యెం పై విచారణ జరుపుతున్న జస్టిప్ పీసి ఘోష్ మంగళవారం విజిలేన్స్ డిజీ కొత్తకొట శ్రీనివార్ రెడ్డి, ఇరిగేషన్ అధికారులతో సమావేశమై మేడిగడ్డ వైపలైలాను చర్చిచారు, ఈ సందర్భంగా విజిలేన్స్ డిజీ మాట్లాడుతూ ఫైనల్ రిఫోర్టున్ విచారణ ఆంశాలను కుడికరించి వచ్చే నాలుగైదు రోజుల్లో అందిస్తామని జస్టిస్‌కు హామి ఇచ్చినట్లు తెలిసింది. ఇప్పటికే రాజీవ్ రతన్ డీజీగా ఉన్నప్పుడు అసెంబ్లీకి సమర్పించిన మద్యతర నివేదికతో పాటు అనంతర సాగిన విచారణ అంశాలను సాకేతిక అంశాలను డీజీ కొత్తకొట శ్రీనివాస్ రెడ్డి వివరించారు.

2లో..



పీసీ ఘోష్ విజిలెన్స్ డిజి ఇరిగేషన్ అధికారులతో సమావేశం

నేటి నుంచి సీపీ ఘోస్ విచారణ షూర్

మొదటి పేజి తరువాయి..

ఆనాడు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌ను రోస్టర్ విధానంలో ఎస్సి మహిళకు రిజర్వేషన్ ఖరారు కావడంతో, ఈ ప్రాంత బిఆర్‌ఎస్ నేతలు ఎస్సిల నుండి సమర్ధవంతమైన ఎవరో ఒక మహిళను మార్కెట్ చైర్మన్‌గా నియమకం చేయవల్సిన అవసరం ఉండే. ఎందుకో దళితులంటే ఈ ప్రాంత నేతలకు గిట్టదో.. లేక ఎస్సి మహిళలు లేరో..? ఆ నేతలు ఆత్మ పరిశీలనలు చేసుకోవాలి. ఇది ఇలా ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలు గడుస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు సైతం బిఆర్‌ఎస్ పార్టీ నేతల అడుగజాడల్లో నడుస్తూ, మార్కెట్ పాలకవర్గం నియామకంలో తత్సారం చేస్తున్నారని దళితసంఘాలు దుమ్మెత్తి పోస్తున్నాయి. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో మార్కెట్ పాలకవర్గ కమిటీ లేకపోవడంతో అధికారులకు, ఖరీదుదారులకు, ఆడ్తిదారులకు, క్యాన్వాసింగ్ దళారులకు ఆడిందే ఆటగా.. పాడిందే పాటగా.. అధికారుల రాజ్యంలో దళారుల బోజ్యంగా మిగిలిపోయింది. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌కు 70 సంవత్సరాల ఎనలేని చరిత్ర కల్గిఉన్నప్పటికి దోపిడి వర్గాల చేతిలో రైతులు నిట్టనిలువున మోసపోతున్నారు. ఈ మార్కెట్ యార్డులో వా వ్యాపారాలు చేసిన, అక్రమాలను గుర్తించి, అధికారులను లోపటేసి బయట తాళాలు వేసిన సందర్భాలు, బయట మెయిన్ గేట్ మూసివేసి రైతులు ధర్నాలు చేసిన సంఘటనలు ఈ మార్కెట్‌లో ఎన్నో.. ఎన్నెన్నో ఉన్నాయి. గత నెల రోజులుగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌గా అంతంత మాత్రంగా మొదట కొత్త పత్తి మార్కెట్‌కు వస్తూ, పోయింది. ధరల్లో క్వింటాల్‌కు 7500 నుండి 6800 వరకు సంబరపెట్టిన పత్తి వ్యాపారులు భారత ప్రభుత్వ ఎంఎస్‌పి (కనీస మద్దతు ధర) నిబంధనను తుంగలో తొక్కి, పత్తి క్వింటాల్‌కు 7521 రూపాయలు, బి గ్రేడ్ పత్తికి 7121 రూపాయలు చెల్లించవల్సి ఉండగా, ఈ రోజు వరకు జమ్మికుంట మార్కెట్‌లో ఎంఎస్‌పి ధర చెల్లించిన పాపాన పోలేదు.

**మావోయిస్టు మాజీ రాష్ట్ర నేతను.. నిట్టనిలువున దోచుకున్న ఆడ్తివ్యాపారి..**

నాటి ఉమ్మడి రాష్ట్రంలో హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని మావోయిస్టు రాష్ట్ర స్థాయి నేతగా, ప్రజా ఉద్యమంలో 30ఏళ్ల పాటు

# పత్తి రైతు నోట మట్టి.. అధికారుల రాజ్యం.. దళారుల బోజ్యం..

అనగారిన ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేసారు. అనారోగ్య కారణాల వల్ల ప్రభుత్వానికి లొంగిపోయి, జనజీవన స్రవంతిలో ఒక సాధారణ పౌరుని కంటే, ఒక మెట్టు కింద దిగి, సింపుల్‌గా జీవిస్తున్నాడు. తన అన్నదమ్ములు, తల్లిదండ్రులు సంపాదించిన వ్యవసాయ భూమిలో తన పాలుకు ఒక ఎకురం భూమి వచ్చింది. గత 10ఏళ్లుగా ఆ భూమి దున్నుకుంటూ జీవిస్తున్నాడు. మంగళవారం తన పత్తి చేనులో ఏరిన 7బస్తాల నాణ్యమైన పత్తిని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌కు తీసుకువచ్చాడు. యార్డులో వేసిన పత్తిని సాయికృష్ణ ట్రేడర్స్‌కు చెందిన వ్యాపారి తనదైన వేలం పాటలో ఉల్టా, పల్టా చేసి, కేవలం 6500 రూపాయలు ధర నిర్ణయించి, తూకం వేసుకోవడంతో ప్రజలకు జరిగిన దోపిడిలపై పోరాడిన ఈ మావోయిస్టు నేత తానే స్వయంగా మార్కెట్ యార్డులో నిట్టనిలువున దోపిడికి గురికావడంతో, కలతచెందిన ఆ నేత ఈ సంఘటనను ప్రభాతవార్త దృష్టికి తీసుకువచ్చారు. ఈ సంఘటనపై ఆ అడ్తివ్యాపారిని ప్రభాతవార్త ప్రశ్నించగా.. ధర పెంచుతామని హామీ ఇచ్చి, దాటవేసాడు. జమ్మికుంట మార్కెట్‌కు మంగళవారం కాటన్ విడి పత్తి 1630క్వింటాళ్లు, బ్యాగులు 26 క్వింటాళ్లు మార్కెట్‌కు వచ్చాయి. మార్కెట్‌లో నాణ్యమైన పత్తికి క్వింటాల్‌కు 6800ధర పలుకగా, బి గ్రేడ్ పత్తికి 6400రూపాయలు పలికింది. ఈ సమాజంలో ఒక చిన్నపాటి రైతుగా జీవిస్తున్న ఈ మాజీ మావోయిస్టు నేత ఒక్కసారిగా క్వింటాల్‌కు 400 రూపాయలు కొల్పోడంతో జీర్ణించుకోలేకపోయారు. సమాజంలో ఇంక రైతులను వ్యవసాయ ఒపెన్ మార్కెట్‌లో ఇలాగ ఎంతమందిని దోచుకుంటున్నారా..? అని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. జమ్మికుంట మార్కెట్‌లో జరుగుతున్న వ్యాపారుల దోపిడి, సిండికేట్ వ్యాపారానికి ఈ సంఘటన నిలువెత్తు దర్పణం.

**మార్కెట్‌లో గత 30ఏళ్ళుగా ఆ షేటు చెప్పిందే రేటు...**

రాష్ట్రంలో ప్రభుత్వాలు మారిన, పార్టీలు మారిన, నాయకులు మారిన, జమ్మికుంట వ్యవసాయ కాటన్ మార్కెట్‌లో ఆ పెద్ద షేటు చెప్పిందే రేటు. దానిని ఎవరు జవదాటిన ఇక అంతే..? కొంత కాలం క్రితం వరకు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో ప్రైవేట్ వ్యాపారులే రైతులకు అర్ధం కాకుండా వేలం పాటలను హిందిలో ధరలను నిర్ణయించి, ఒక బార్.. దో బార్.. తీ బార్.. అంటూ నిలువున దోచుకునేవారు. ఈ మధ్య కాలంలో పత్తి వేలం పాటలను పత్తి రైతుల డిమాండ్ మేరకు, మార్కెట్ ఉద్యోగులు తెలుగు బాషలో వేలం పాట పాడుతూ ఒకటోవ సారి.. రెండోవ సారి.. మూడోసారి అంటూ ముగిస్తున్నారు. ఉదయం 10గంటల కల్ల గుంటూర్, వరంగల్, నిజమాబాద్, ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న ఆరోజు పత్తి ధరలను తెలుసుకుని, జమ్మికుంట మార్కెట్‌కు నిత్యం సుమారు 12-15 మంది ఖరీదుదారులు వచ్చి, అందరు చీమ చిటుక్కుమనకుండా కనుసైగలతోనే.. సెల్‌ఫోన్ మేసేజ్‌లతోనే సిండికేట్‌గా మారి, మార్కెట్‌కు వచ్చిన పత్తిని అందరు 200 క్వింటాళ్లు, 500క్వింటాళ్లుగా పంచుకుంటున్నారు. ఈ సిండికేట్ మూలంగా పత్తి రైతులు ఆరుగాలం కష్టించిన పంట ఫలితాన్ని దళారులు దక్కించుకుంటున్నారు.

**బయట నుండి పత్తి కొనడానికి వస్తే.. ఇక బెదిరింపులే..**

గుంటూర్, వరంగల్ ప్రాంతాల నుండి పత్తి సీజన్‌లో మార్కెట్‌కు పెద్ద పెద్ద వ్యాపారులు కొనుగోళ్లకు వస్తే.. ఇక్కడి సిండికేట్ వ్యాపారులు, వారిని ప్రత్యేక్షంగా, పరోక్షంగా బెదిరింపులకు గురిచేసి, వచ్చిన 15రోజులకే ఇక్కడి నుండి బిత్తర్ కట్టిస్తారు. ఇక్కడి పత్తి మిల్లులలో ఎన్నో ప్రమాదాలు జరిగిన బీహార్, ఒరిస్సా, మహారాష్ట్ర, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, జార్ఖండ్, చత్తీస్ఘఢ్ రాష్ట్రాలకు చెందిన కార్మికుల ప్రాణాలు పత్తి మిల్లుల్లో అనేక సార్లు జరిగి, వారి ప్రాణాలు ప్రతియేట గాలిలో కలిసిపోతున్నాయి. అయిన వారి ప్రాణాలకు పట్టించుకునే నాయకులు కానీ, అధికారులు కానీ ఇక్కడ లేరు అంటే పత్తి మాఫీయా ఎంత బలంగా నాటుకుపోయిందో.. అర్ధం చేసుకోవాలి. 30ఏళ్లుగా పత్తి పంట పండిస్తున్న పత్తి రైతులు. రైతుకు ఉన్న మూడెకరాల భూమి ఇప్పుడు ఒక ఎకరంగా మిగిలిపోయింది. అనాడు ఒక్క జిన్నింగ్ మిల్లు ఉన్న వ్యాపారి ఈనాడు 12జిన్నింగ్ మిల్లులకు పడగలేత్తారని రైతులు బాహటంగా నిలదీస్తున్నారు.

# కాంగ్రెస్ నాయకుని హత్య

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లాలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు హత్య కావడంతో ఒక్కసారిగా కాంగ్రెస్ కార్యకర్తలు హత్యపై ఉలిక్కిపడగా,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.జగిత్యాల జిల్లా రూరల్ మండలం జాబితాపూర్ గ్రామంలో మారు గంగారెడ్డిని అదే గ్రామానికి చెందిన సంతోష్‌గౌడ్ అనే యువకుడు మంగళవారం ఉదయం 8 గంటల సమయంలో కత్తితో దాడి చేసి హత్య చేయడంతో జగిత్యాల జిల్లాలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేసి,పట్టణంలోని పాత బస్టాండ్‌లో ధర్నా నిర్వహించారు.ధర్నాలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.ఇట్టి విషయం ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్‌కు తెలపడంతో ధర్మపురి నుండి లక్ష్మణ్‌కుమార్ ధర్నా ప్రాంతానికి చేరుకున్నారు.కాంగ్రెస్ కార్యకర్తలు ఆగ్రహంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల్ని హత్య చేశారని కార్యకర్తలకు ప్రాణహాని ఉన్నదని కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షునిగా మీరు బాధ్యత వహిస్తారా హత్యకు కారణం ఏమిటీ? ఎవరు చేశారో తెలుపాలని లక్ష్మణ్‌కుమార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ నాయకుని హత్య చేయాల్సిన అవసరం ఏముందని ఎఎంసి చైర్మన్ పదవి అడిగినందుకే హత్య చేశారా,ఎందుకు హత్య చేశారు.తెలుపాలని కాంగ్రెస్ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు.నిందితుడు సంతోష్ అనే వ్యక్తి గతంలో బిఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తగా పనిచేశాడని అతనిపై అనేక కేసులు ఉండగా రౌడీషీటర్ ఓపెన్ చేశారని గంగారెడ్డిని చంపుతానని నెల రోజుల కిందనే బెదిరించాడని,సద్దుల బతుకమ్మ పండుగ రోజు డిజె సౌండ్‌ను ధ్వంసం చేసి జాబితాపూర్ గ్రామంలో ఘర్షణ వాతావరణం సృష్టించాడని గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఇట్టి విషయాలు ఎస్పీ అశోక్ కుమార్‌కు వివరించారు.ధర్నా చేస్తున్న సమయంలో టిపిసిసి అద్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి ఫోన్ చేయగా పార్టీలకు రావడం ఇష్టం లేదని ఇప్పటికే మానసికంగా అవమానపరిచారని,నేడు నన్ను నా అనుచరున్ని భౌతికంగా దాడి చేసి హత్య చేయడం ఎంత వరకు సమంజసం అని నాకు పార్టీలో కొనసాగడం ఇష్టం లేదంటూ ఫోన్ ఇతరులకు ఇచ్చేశాడు.అనంతరం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హత్య కేసు పూర్వపరాలు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని పాత కక్షల రాజకీయ కోణమా విచారించాలని ఎస్పీ అశోక్‌కుమార్‌కు తెలిపాడు.అనంతరం కాంగ్రెస్‌పార్టీకి దండం మీకో దండం ఇంత వరకు జరిగిన అవమానాలు చాలు అంటూ జీవన్‌రెడ్డి ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్‌పై అసహనం వ్యక్తం చేశారు.

**ఇప్పటికీ మాట్లాడుకోని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి-ఎమ్మెల్యే సంజయ్ కుమార్..**

మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్‌ఎస్‌పార్టీ పక్షాన గెలిచిన సంజయ్‌కుమార్ కాంగ్రెస్‌పార్టీలో చేరడం జగిత్యాల నియోజకవర్గంలో చర్చనీయంగా మారింది.జగిత్యాల నియోజకవర్గం అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌పార్టీలో చేరానని సంజయ్ కుమార్ తెలిపినప్పటికీ అతని సొంత అవసరాల కోసం పార్టీలో చేరారని పలు విమర్శలు వచ్చాయి.అప్పటి నుండి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కాంగ్రెస్ అధిష్టానం తనను సంప్రదించకుండానే కాంగ్రెస్‌పార్టీలో సంజయ్‌కుమార్‌ను చేర్చుకోవడంపై అసహనం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పెద్దల అభిప్రాయం మేరకు హైదరాబాద్ అక్కడి నుండి ఢీల్లి వరకు వెళ్లిన విషయం తెలిసిందే.కాంగ్రెస్ పెద్దలు కొద్ది రోజులు సమన్వయం పాటించాలని తెలుపగా అప్పటి నుండి ఇప్పటి వరకు ఎలాంటి బాధ్యతలు అప్పజెప్పకపోవడంతో జీవన్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ కార్యకర్తలలో అసహనం మొదలైంది.

**అయోమయంలో కాంగ్రెస్ కార్యకర్తలు...**

కాంగ్రెస్‌పార్టీలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చేరినప్పటి నుండి నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో అంతర్ మదనం మొదలైంది.అంతే కాకుండా పార్టీ పదవులతో పాటు జగిత్యాల జిల్లా గ్రంథాలయం అలాగే జగిత్యాల ఎఎంసి చైర్మన్ పదవిలకై పోటాపోటీగా కాంగ్రెస్ అధిష్టానానికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పోటీపోటీగా సిఫారసు లేఖలు పంపడంతో ఇప్పటికీ ఎవరికీ పదవులు రాకపోవడం కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు అదిష్టానంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**కాంగ్రెస్ అదిష్టానంపై కార్యకర్తలు ఆగ్రహం.....**

జగిత్యాల నియోజకవర్గంలో గత నలభై సంవత్సరాల నుండి ప్రజాసేవా చేసిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మచ్చలేని నాయకుడిగా ఉన్నాడని క్రమశిక్షణ నాయకులను కార్యకర్తలను తయారు చేశాడని కార్యకర్త తప్పు చేసిన క్షమించని వ్యక్తి అని అంతే కాకుండా మాజీ సిఎం కెసిఆర్ టిఆర్‌ఎస్ ప్రభుత్వం అనేకమార్లు టిఆర్‌ఎస్ పార్టీలోకి రమ్మని మంత్రి పదవి ఇస్తానని ఆహ్వానించినప్పటికీ కాంగ్రెస్‌పార్టీ సిద్ధాంతాలకు లోబడి పార్టీ మారలేదని అలాంటి వ్యక్తి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇలా నిస్సాహాయ స్థితిలో ఉంటూ అవమానాలు భరించడంతో పాటు సీనియర్ నాయకుడు గంగారెడ్డిని హత్య చేసే వరకు పరిస్థితి వెళ్లడం ఎంత వరకు సమంజసం అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను కాంగ్రెస్‌పార్టీలో చేర్చుకునేటప్పుడు జీవన్‌రెడ్డిని సంప్రదించకపోవడం చేర్చుకున్న తర్వాత ఇద్దరినీ ఐక్యం చేయకపోవడం ఇంత వరకు ఇద్దరు మద్యన ఉన్న భేదాభిప్రాయాలను నివృత్తి చేయకపోవడం ఇప్పటికీ జీవన్‌రెడ్డికి ఎలాంటి పదవి ఇవ్వకపోవడం కాంగ్రెస్ అధిష్టానం చర్యల వల్లనే ఈ పరిస్థితి వచ్చిందని కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**నియోజకవర్గంలో ఇద్దరు మధ్య నలిగిపోతున్న పోలీసులు ఉద్యోగులు..**

జగిత్యాల నియోజకవర్గంలో ఇద్దరు కాంగ్రెస్ నాయకులు మద్య ఉద్యోగులు పోలీసులు నలిగిపోతున్నట్లు సమాచారం.సంబంధిత డిపార్ట్మెంట్లతో అవసరమైన పనుల కోసం ప్రజలకు కార్యకర్తలకు అధికారులకు ఒకరు కాదని ఒకరు ఫోన్లు చేయడంతో ఎవరికి పని చేసి పెట్టాలోనని అధికారులు తర్జన భర్జన పడుతున్నట్లు సంబంధిత అధికారులే పలువురుతో చెప్పుకుంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఇక ప్రతిరోజు పోలీసులకు అయితే కేసుల విషయంలో ఇద్దరు నాయకులు ఫోన్ చేయడం ఎవరికి పనిచేయాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు.ఇద్దరూ ఒకే పార్టీ నాయకులు కావడంతో ఎవరి మాట వినాలి ఎవరికి పనిచేయాలి అంటూ సంబంధిత పోలీసులు పలువురితో వాపోతున్నట్లు సమాచారం.ఇప్పటికైనా కాంగ్రెస్ అదిష్టానం ప్రత్యేక చొరవ తీసుకొని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఇద్దరు మధ్య సయోధ్య కుదిర్చి,నియోజకవర్గ అభివృద్ధిలో పాలుపంచుకోవడంతో పాటు,ప్రజలు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన భాద్యత కాంగ్రెస్ అధిష్టానంపై ఎంతగానో ఉంది.





# రెండు విడుతలుగా 29 వరకు క్రాస్ ఎగ్జామినేషన్

మొదటి పేజి తరువాయి..

మేడిగడ్డ ప్రాజేక్టుకు సంబంధి వివిధ కార్యాలయాల్లో తనిఖీ చేసి స్వాధినం చేసుకున్న డాక్యుంమెట్లను కూడా జస్టీస్ పీసీ ఘోష్ కమిషన్‌కు అందిస్తామి తెలిపిలనట్లు సమాచారం.బుధవారం నుంచి జస్టీస్ పీసీ ఘోష్ అక్టోబర్ 29 వరకు మేడిగడ్డ పాత్రదారులైన, సూత్రదారులైన ఇజనీరింగ్ అధికారులను కాస్ట్ ఆండ్ వర్క్ అకౌంట్స్ అధికారులను ఇతర అకౌంటిగ్ అధికారులను స్టేట్ డ్యాం డిజేనింగ్ అధికారులను రిటైర్డ్ ఇజనిరింగ్ ఉన్నత అధికారలును క్రాస్ ఎజ్ఞామినేషన్ చేయనున్నారు.క్రాస్ ఎజామినేసన్ రెండు విదుతలుగా కొనసాగనున్నది. ఎడిఎస్‌ఏ విజిలెన్స్ అధికారులు త్వరగా నివేధిక ఇవ్వాలని పీసీ ఘోష్ సమవేశంలో ఆధేశించినట్లు తెలిసింది. విజిలెన్స్, ఎడిఎఫ్ఏ నివేదిక వచ్చాకా వాటిని పరిశీంచి గత పదేళ్ళుగా నీటిపారుదల మంత్రిత్వ శాఖా నిర్వహించిన ప్రజాప్రతిధితులను కూడా సమన్ చేసేందుకు కూడా ఉన్న న్యాయ పరమైన అంశాలపై కూడా చర్చించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు 20019 నుంచి 23 వరకు నీటిపరుదాల శాఖా మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. అంతకు ముందు తన్నీరు హరిష్ రావు 2018 వరకు నీటి పారుదల మంత్రిగా ఉండేవారు. వీరి విచారణతో తుది అంకం ముగియనున్నది. ఇదే క్రమములో సాగునీటి రంగ నిఫునులు వి. ప్రకాశ్‌రావును కూడా మళ్లి విచారణకు పిలువనున్నారు. తుమ్మిడి హట్టివద్ద ప్రాజెక్టు నిర్మాణం అసాధ్యమని మహారాష్ట్రలోని వైల్డ్ లైఫ్ అభయరాణ్యం ముప్పుకు కేంద్రం నుంచి అనుమతులు రావని అదేవిధంగా మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకొదని గోదావరి జలాల మేడిగడ్డ సరైన వేదికని ఇప్పకే ప్రకాశ్ పీసీ ఘోష్‌కు వివరించారు.కేంద్ర జలశక్తి సలహాదారు విద్యుత్ నిపునులు కే. రఘ మేడిగడ్డను కేవలం కమిషన్ల కోసమే కట్టారని ఆఫిడేవిట్లు దాఖాలు చేశారు. పీసీ ఘోష్ కాలపరిమీతిని ఇప్పటికి రెండు పరియయాలు పెంచారు.త్వరలో కాలపరిమితి ముగియనుడడంతో విచారణ వేగాని పెంచనున్నారు.

# లంబాడీల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా కొమురం భీం జయంతివేడుకలు

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలోని కొమురం భీమ్ 123వ జయంతిని లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ఇన్‌ఛార్జి బానోతు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొమురం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రజల జీవితాలలో వెలుగులు నింపిన మహా నాయకుడు కొమురం భీమ్, జల్, జంగల్, జమీన్ అనే నినాదాలతో యావత్ గిరిజన సమాజాన్ని చైతన్య పరిచాడని పేర్కొన్నారు. గిరిజనుల అడువులలో తమ పశువులను మేపుకునేందుకు బంచేరాయి పన్ను, కలప తెచ్చుకుంటే దుంప పట్టి, ఇంకా గర్ పట్టి, నాగర్ పట్టి, పసల్ పట్టి వంటి పన్నులను గిరిజనులపై మోపి అనేక ఇబ్బందులకు గురి చేసింది నిజాం ప్రభుత్వం అని, రాష్ట్రంలో ఇంకా చాలా ప్రాంతాల్లో పోడు సమస్య ఉందని, వేల మంది మీద కేసులు, పోడు భూములకు సంబంధించిన కేసులున్నాయని, ప్రభుత్వం కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా ఇన్‌ఛార్జి రాజు నాయక్, గిరిజన నాయకులు వల్య నాయక్, రాజు నాయక్, మోహన్ నాయక్, కిషన్ నాయక్, సాగర్ నాయక్, మోహన్ తదితరులున్నారు.

# మల్కాపూర్‌లో యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- కుక్కల సంతానం వృద్ధి చెందకుండా ఆపరేషన్లు**

గోదావరిఖని, ప్రభాతవార్త.





రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో మల్కాపూర్ దగ్గల యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుప్రీం కోర్టు ఆదేశాలు, యానిమల్ బర్త్ కంట్రోల్ రూల్స్ 2023 ప్రకారం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో మల్కాపూర్‌లో యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను హైదరాబాద్‌కు చెందిన యానిమల్ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కేంద్రంలో ఒక ఆపరేషన్ థియేటర్, 50 కుక్కలను ఉంచడానికి అవసరమైన బోన్లు ఏర్పాటు చేశామని, రామగుండం నగర పాలక సంస్థపరిధిలో పచ్చదనం-స్వచ్ఛదనం కార్యక్రమం కింద గుర్తించిన కుక్కలను, వాటి సంతానం వృద్ధిచెందకుండా ఏరియా వారీగా పట్టుకొని, యానిమల్ బర్త్ కంట్రోల్ రూల్స్ 2023 ప్రకారం కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసి, వారం రోజుల పాటు బర్త్ కంట్రోల్ సెంటర్‌యందే ఉంచి, తరువాత కుక్కలను పట్టిన ప్రాంతాలలో తిరిగి విడిచి పెట్టడం జరుగుతుందని తెలిపారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో గుర్తించి 3500-4000 వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు పూర్తి అయ్యే వరకు ఈ కార్యక్రమం సుమారు 3 నుంచి 4 నెలల వరకు నిర్వహించడం జరుగుతుందని, కేవలం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోనే కాకుండా, చుట్టూ పక్కల ప్రాంతాల నుంచి కూడా కుక్కలను తీసుకు వచ్చి వాటికి కూడా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసి, వారం తరువాత కుక్కలను పట్టిన ప్రాంతాలలో తిరిగి విడిచి పెట్టడం జరుగుతుందని తెలిపారు.

# అధిక లోడుతో వెళ్తున్న 4ఇసుక లారీల పట్టివేత

మహదేవపూర్(కాటారం), అక్టోబర్ 22, ప్రభాతవార్త

మహదేవపూర్ మండలంలో అధిక లోడుతో వెళుతున్న 4 ఇసుక లారీలను పట్టుకున్నట్లు మహదేవపూర్ ఎస్ఐ కె.పవన్ కుమార్ మంగళవారం తెలిపారు. ఎస్సై తన సిబ్బందితో ఎల్‌అండ్‌టి రోడ్డు మేడిగడ్డ వద్ద వాహన తనిఖీలను చేపడుతుండగా అప్పుడే పంకెన క్వారీ నుండి వస్తున్న ఇసుక లారీలను ఆపి వాటి యొక్క వే బిల్లులను తనిఖీ చేయగా, నిర్దేశించిన బరువు కంటే అధిక ఇసుకను కలిగి ఉన్నాయని అనుమానం వచ్చి, ఎస్ఐ కుదురుపల్లి వద్ద ఇసుకతో కూడిన లారీలను బరువు తూగించగా 4లారీలు నిర్దేశించిన బరువు కంటే అధిక లోడు ఇసుకను కలిగి ఉన్నట్లు గుర్తించారు. వెంటనే ఎస్సై పవన్ కుమార్ అట్టి లారీలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# స్కూల్ గేమ్స్‌లో రాష్ట్ర స్థాయి పోటీలకు గణపురం విద్యార్థి ఎంపిక

గణపురం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

జిల్లా స్థాయిలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ క్రీడల్లో రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు గణపురం జడ్పీహెచ్ విద్యార్థి ఎంపికైనట్లు హెచ్‌ఎం సతీష్ కుమార్ తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉమ్మడి జిల్లా స్థాయి సెలెక్షన్సులో భాగంగా ఈ నెల 20న హన్మకొండలోని జేఎన్ఎస్ స్టేడియంలో క్రీడాకారుల ఎంపిక పోటీలు నిర్వహించారు. వాలీబాల్ విభాగంలో భూపాలపల్లి జిల్లా నుంచి 12 మంది విద్యార్థులు పాల్గొనగా, గణపురం జడ్పీహెచ్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఎండీ. షారూఖ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని, ఈ నెల 28వ తేదిన పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా మంగళవారం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించి, అభినందించారు. శకీరా బేగం, రాంబాబు, రమేష్, శ్రీనివాస్, హేమలత, దేవేందర్, సత్యనారాయణ, సదానందం, పీడీ సరిత తదితర ఉపాధ్యాయులు ఉన్నారు.

# అంగన్ వాడి కేంద్రాలలో గ్రోత్ మేళ

చిట్యాల, అక్టోబర్ 22, ప్రభాతవార్త

మండలంలోని నైన్ పాక గ్రామంలో సుభద్ర, సుజాత, కరుణ అంగన్వాడి టీచర్స్ మంగళవారం గ్రోత్ మేళా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిధిగా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి హాజరయ్యారు. ప్రతి నెల పుట్టిన నుండి ఐదు సంవత్సరాల పిల్లలందరి బరువులు, ఎత్తులు, అంగన్వాడి కేంద్రంలో చూడడం జరుగుతుందని చెప్పారు. అప్పుడే పిల్లలు వయసుల వారిగా పెరగాల్సిన బరువు ఎత్తు సరిగ్గా ఉన్నారా ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉన్న చిన్న వయసులోనే గుర్తించి మెడికల్ సిబ్బంది సహాయంతో పిల్లలను ఆరోగ్యవంతులుగా తయారు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కీలకమైన దశ ఐదు సంవత్సరాలలోపు పిల్లలు, శారీరక మానసిక కండరాల అభివృద్ధితో పాటు ఆలోచన శక్తి మెదడు పెరుగుదల, వికాసము అభివృద్ధి చెందుతుందనీ తెలిపారు. మెడికల్ ఆఫీసర్ మౌనిక ఎంపీడీవో రామకృష్ణ, సూపర్వైజర్ జయపద్ర హెల్త్ సూపర్వైజర్ సుగుణ కుమారి ఆశ వర్కర్ అధిక సంఖ్యలో మహిళలు హాజరైనారు.

# చెకుముకి సైన్స్ సంబరాలను విజయవంతం చేయాలి

గణపురం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి సైన్స్ సంబరాలను విజయవంతం చేయాలని గణపురం మండల విద్యాధికారి ఊరగొండ ఉప్పలయ్య కోరారు. మంగళవారం గణపురం మండల విద్యావనరుల కేంద్రం ఆవరణలో చెకుముకి సైన్స్ అధికారి బర్లస్వామి, జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ శివశంకర్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక మండల కన్వీనర్ శివశంకర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు జనవిజ్ఞాన వేదిక కృషి చేస్తోందన్నారు. దీనిలో భాగంగా విద్యార్థులకు చెకుముకి సైన్స్ సంబరాలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోందన్నారు. చెకుముకి పరీక్ష నవంబర్ 07న పాఠశాల స్థాయిలో, నవంబర్ 27న మండల స్థాయి, నవంబర్ 28న జిల్లా స్థాయిలో, డిసెంబర్ 14,15,16 తేదిలలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## నేరాలు-దారుణాలు

# దేశదారు బాటిల్స్ పట్టుకున్న టాస్క్‌ఫోర్స్

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం పోలీస్ స్టేషన్ పరిధి రామగుండం రైల్వే స్టేషన్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఓ వ్యమక్తి వద్ద నుంచి దేశదారు బాటిల్స్‌ను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ, సిబ్బంది రామగుండం రైల్వే స్టేషన్ ఏరియాలో అనుమానాస్పదంగా తిరుగుతున్న మహారాష్ట్రకు చెందిన ఎర్కిచేతల రాజమల్లు అనే వ్యక్తిని పట్టుకొని అతని వద్ద నున్న బ్యాగ్‌ను తనిఖీ చేయగా, 200 దేశ దార్ బాటిల్స్ లభించినట్లు తెలిపారు. వెంటనే అతన్ని అదులోకి తీసుకొని విచారించగా, అతను మహారాష్ట్ర నుంచి రైలు మార్గం ద్వారా తీసుకొని వచ్చి రామగుండం చుట్టూ పక్కల ప్రాంతాల్లో అమ్మడం కోసం తీసుకు వచ్చాడని తెలిపారు. నిందితున్ని, అతని వద్ద స్వాధీనం చేసుకున్న దేశదార్ బాటిల్స్‌ను తదుపరి విచారణ నిమిత్తం రామగుండం పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు.

# తాళం వేసిన ఇంట్లో చోరీ

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని ఆరో వార్డులో గల హౌసింగ్ బోర్డు కాలనీలో తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగింది. హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన భోగం లక్ష్మి ఈనెల 18న తన ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్ళింది. ఫిర్యాదుదారు లక్ష్మి ఇంటికి దగ్గరలో ఉన్న తన కూతురిని అప్పుడప్పుడు ఇంటి వైపు చూడమని చెప్పి ఊరికి వెళ్ళింది. ఫిర్యాది కూతురు లక్ష్మి మంగళవారం ఇంటికి వెళ్ళి చూడగా తాళం పగలగొట్టి ఉండడం చూసి తల్లికి తెలుపగానే తల్లి లక్ష్మి వచ్చి చూడగా తొమ్మిది వేల నగదు, 1100 రూపాయల వెండి వస్తువులు పోయాయని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వరంగంటి రవి తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఎలిగేడు ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఎలిగేడు మండలం నారాయణ పల్లె గ్రామానికి చెందిన కరివేద రవీందర్ రెడ్డి అనే వ్యక్తి కరీంనగర్‌లో శ్రీదేవి నర్సింగ్ హోమ్‌లో పని ముగించుకుని స్వగ్రామం తిరిగి వెళ్తుండగా కాట్నపల్లి వద్ద రాంగ్ రూట్లో వచ్చిన ట్రాక్టర్ ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఒకే వారంలో ఎలిగేడు మండలంలో ముగ్గురు వ్యక్తులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో విషాదచాయలు అలుముకున్నాయి.

# అంగన్ వాడి కేంద్రాలలో గ్రోత్ మేళ

చిట్యాల, అక్టోబర్ 22, ప్రభాతవార్త

మండలంలోని నైన్ పాక గ్రామంలో సుభద్ర, సుజాత, కరుణ అంగన్వాడి టీచర్స్ మంగళవారం గ్రోత్ మేళా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిధిగా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి హాజరయ్యారు. ప్రతి నెల పుట్టిన నుండి ఐదు సంవత్సరాల పిల్లలందరి బరువులు, ఎత్తులు, అంగన్వాడి కేంద్రంలో చూడడం జరుగుతుందని చెప్పారు. అప్పుడే పిల్లలు వయసుల వారిగా పెరగాల్సిన బరువు ఎత్తు సరిగ్గా ఉన్నారా ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉన్న చిన్న వయసులోనే గుర్తించి మెడికల్ సిబ్బంది సహాయంతో పిల్లలను ఆరోగ్యవంతులుగా తయారు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కీలకమైన దశ ఐదు సంవత్సరాలలోపు పిల్లలు, శారీరక మానసిక కండరాల అభివృద్ధితో పాటు ఆలోచన శక్తి మెదడు పెరుగుదల, వికాసము అభివృద్ధి చెందుతుందనీ తెలిపారు. మెడికల్ ఆఫీసర్ మౌనిక ఎంపీడీవో రామకృష్ణ, సూపర్వైజర్ జయపద్ర హెల్త్ సూపర్వైజర్ సుగుణ కుమారి ఆశ వర్కర్ అధిక సంఖ్యలో మహిళలు హాజరైనారు.

# హామీలు నెరవేర్చాలని చేస్తున్న పాదయాత్రకు మద్దతు

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



తెలంగాణ కల సాకారం చేసుకునేందుకు జరిగిన పోరాటంలో ఉద్యమకారుల పాత్ర మరవలేనిదని ఎంతో మంది ప్రాణ త్యాగాలు అరెస్టులు, లాఠీచార్జీలు, దాడులు, జైలు జీవితాలను సైతం ఎదురించి కొట్లాడి ప్రత్యేక రాష్ట్రం సాధించిన ఉద్యమ కారులకు ఇచ్చి హామీలను నెరవేర్చాలని తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పేట భాస్కర్ రాష్ట్ర ప్రభుత్వాని కోరారు. మంగళ వారం తెలంగాణ ఉద్యమకారుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు, ఓయూ నేత, న్యాయవాది దాసర్ల శ్రీశైలం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఆదిలాబాద్ నుండి హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ వరకు చేస్తున్న పాదయాత్రకు తెలిపారు. ఈ నెల 15నుండి 29వరకు దాసర ఌల శ్రీశైలం చేస్తున్న పాదయాత్ర అభినందనీయమని, ఉద్యమకారుల పక్షాన విప్పి చేస్తున్న తా ్యగం వృదా పోదన్నారు. గత పది సంవత్స రాల కేసీఆర్ పాలనలో ఉద్యమకారులకు ఎలాంటి గుర్తింపు లభించలేదని, తెలంగాణ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పిస్తామని ఇచ్చిన హామీల మేరకు వారిని గుర్తించి 250గజాల ఇండ్ల స్థలంలో పాటూ ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలని, ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేసి పెన్షన్ సౌకర్యం కల్పించినట్లయితే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తెలంగాణ ఉద్యమకారులు రుణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు కృష్ణ, కేతురి శివన్న, గుండేటి రవి, బాలచందర్, పద్మ, నరేష్, శ్రీనివాసులు, మారుతి, లక్ష్మణ్ దత్తు, వినోద్, విల్లాస్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి ఎమ్మెల్యే విజ్ఞన్నతోనే సాధ్యం

## - ఎమ్మెల్యే కు పాలాభిషేకం చేసిన నాయకులు, ప్రజలు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ నుండి పరంపోగు వరకు భారీ ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు కు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ.... గ్రామాలు అభివృద్ధి చెందాలంటే మన ఎమ్మెల్యే విజయ రమణ రావు కి సాధ్యమని గుర్తించి ప్రజలు విజ్ఞన్నను భారీ మెజార్టీతో గెలిపించారని, అందుకే రెండు లక్షల రూపాయలతో రోడ్డును మొరంతో తాత్కాలిక మరమ్మత్తు చేశారని, ఇప్పుడు కనగర్తి నుండి హరిపురం గ్రామం వరకు బిటి రోడ్ నిర్మాణానికి మూడు కోట్ల రూపాయల నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావుకు పాలాభిషేకం చేశారు. అదే విధం గా గ్రామ ప్రజల తరపున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలి పారు. ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో




చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, మాజీ సర్పంచులు ఆకుల మహేందర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ గోపు నారాయణ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి పిట్టల రవి కుమార్, మాజీ సర్పంచులు పడాల రాజు, పుప్పాల శంకర్, కుంచం మల్లయ్య, సామడిల్లీ శంకర్, మాజీ ఎంపిటిసి సొప్పరి సారమ్మ, రాజయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ తాళ్ళపల్లి సదయ్య, సింగిల్ విండో డైరెక్టర్లు బొంగోని శ్రీనివాస్ గౌడ్, కొట్టే దేవేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట సత్యనారాయణ రెడ్డి, జైపాల్ రెడ్డి, విజేందర్ రెడ్డి, బైరి రవి, కందుల సదాశివు, రాపర్తి మల్లేష్, గుండేటి మధు, అమ్ముల భిక్షపతి యాదవ్, మచ్చ నాగరాజు, కసిరెడ్డి మహేందర్ రెడ్డి, గుంటి సదయ్య, గాజుల శివ శంకర్, గుండేటి కృష్ణస్వామి, జాగిరి సదయ్య, గాజుల శివ శంకర్, గుండేటి కృష్ణస్వామి, జాగిరి కిషోర్, తాళ్ళపల్లి శ్రీనివాస్, మార్కెట్ కమిటి డైరెక్టర్లు, వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు సంఘం రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శిగా సీపతి రమేష్ నియామకం

బీర్‌పూర్, ప్రభాతవార్త :

రాష్ట్ర మున్నూరుకాపు సంఘం యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా సీపతి రమేష్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు సోమవారం రోజున ఉత్తర్వులు అందజేశారు.జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం కోమన్‌పల్లి గ్రామానికి చెందిన సీపతి రమేష్‌ను మున్నూరుకాపు సంఘం రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ నియామకపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మున్నూరుకాపు కాపుల అభివృద్ధి,సంక్షేమం కోసం పార్టీల కతీతంగా కృషి చేస్తానని సంఘ సభ్యులకు అందుబాటులో ఉంటూ సంఘ అభివృద్ధికి పాటు పడతానని అన్నారు.తన నియామకానికి కృషి చేసిన మున్నూరుకాపు సంఘం జిల్ల గౌరవ అధ్యక్షులు బాధినేని రాజేంధర్,జిల్లా అధ్యక్షులు చెదల సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలంలోని కొలనూర్, నాగారం, పల్లిమక్త గ్రామాల్లో ప్యాక్స్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కొలనూర్ ప్యాక్స్ చైర్మన్ సంకినేని రాంమోహన్ రావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులను కాకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కాశావేణి మహేష్ యాదవ్, ప్యాక్స్ డైరెక్టర్లు గోపాడి జ్యోతి, ఉత్తేమ్ అంజయ్య, నాయకులు వీరవేణి తిరుపతి యాదవ్, రవీందర్ రావు, ఎల్లయ్య, తిరుపతి, పెద్ది వెంకటేశం, సిఈవో గాజుల రాజేశం తదితరులున్నారు.

కోరుట్ల వార్త

# కొమురం భీమ్ 123వ జయంతి వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలో కొమురం భీమ్ 123వ జయంతి వేడుకలను జగిత్యాల జిల్లా బీసీ సంఘం మహిళ సంక్షేమ ప్రధాన కార్యదర్శి, న్యాయవాది రాచకొండ రోజ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా కేక్‌కట్ చేసి పట్ట ణంలోని ప్రభుత్వ ఆస్ప త్రిలో రోగుకుల పండ్లు, సీట్లు పంపిణీ చేశారు.

# పూర్వ విద్యార్థుల సహాయం

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని గంబీర్‌పూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు (2015-16) పాఠశాలకు రూ. 20వేల విలువ చేస్తే సామాగ్రి అందజేశారు. పాఠశాలలో విద్యార్థులకు చదువును బోధించేందుకు ప్రోజెక్టర్, ప్రొజెక్టర్ స్క్రీన్, ఎలక్ట్రానికి బెల్ అందజేయగా, పూర్వ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందుల సుధాకర్‌రెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు అభినందించారు.

# జిల్లా స్థాయిలో బహుమతి సాధించిన కేరళ స్కూల్ విద్యార్థి

కోరుట్ల, ప్రభాతవార్త



ఈ నెల 20న నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో అండర్ -14కరాటే సెలక్షన్ కం టోర్నమెంట్‌లో కేరళ స్కూల్‌కు చెందిన విద్యారి ్థ అబ్దుల్ ముజిల్ జిల్లా స్థాయిలో మొదటి బహుమతి సాధించి రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌కు ఎన్నికయ్యాడు. నవంబర్ 2న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌లో పాలొ ్గనునుండగా, పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ. బారీ, ప్రిన్సిపాల్ సెలీనా బారీ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అభినందించారు.

# ప్రైవేట్ హాస్పిటల్‌ను ఆకస్మికంగా తనిఖీ

**- ప్రభుత్వ నిబంధన ప్రకారం హాస్పిటల్ నిర్వహించాలి**

**- నిబంధన ధిక్కరిస్తే చర్యలు**

**- జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాస్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ప్రైవేట్ హాస్పిటల్స్ ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్వహిం చుకోవాలని ఎవరైనా నిబంధన అతిక్రమిస్తే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవడం జరుగుతుం దని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాస్ పే ర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రిని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాస్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం రిజిస్ట్రేషన్ టైంలో సమర్పించిన డాక్యుమెంటేషన్, అవైలబిలిటీ ఆఫ్ డాక్టర్స్,సిబ్బంది అందించిన వివరాల ప్రకారం అందుబాటులో ఉన్నారా లేదా అని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ ఎవరైనా అనుమతించిన విధంగా పరిమితులకు లోబడి సేవలు అందించడానికి ఇష్టానుసారంగా వ్యవహరిస్తే క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం తగిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.కొన్ని ప్రైవేట్ హాస్పిటల్‌లో రిజిస్ట్రేషన్ టైంలో ఇచ్చిన సిబ్బందిని మార్చి కొత్తవారు వచ్చినప్పటికీ తమకు తెలియపరచకుండా వారితో సేవలు అందిస్తున్నారని అది చట్టరీత్యా నేరమని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ వెంట అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 10న జరిగే సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**-మహాసభల కరపత్రం ఆవిష్కరణ**

**-సిపిఎం రాష్ట్ర నాయకులు పుప్పాల శ్రీకాంత్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ప్రజా సమస్యల పరిష్కారానికై నిరంతరం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ కార్మిక,రైతు, కూచి,మహిళా,విద్యార్థి,యువజన,ప్రజా సమస్యలపై ప్రజల తరపున పోరాటం చేస్తున్న సిపిఎం పార్టీ జగిత్యాల జిల్లా 3వ,మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర నాయకులు పుప్పాల శ్రీకాంత్ పిలుపునిచ్చారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయంలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎంఎ చౌదరి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పుప్పాల శ్రీకాంత్ మాట్లాడుతూ కోరుట్ల పట్టణ కేంద్రంలో నవంబర్ 10వ తేదిన మహాసభలు నిర్వహించబోతున్నామని,జిల్లాలోని ప్రజలు,ప్రముఖులు,కార్మికులు,రైతులు,వ్యాపార సంస్థలు,ప్రజాప్రతినిధులు,పార్టీ శ్రేయోభిలాషులు సహాయసహకారాలు అందించి జయప్రదం చేయాలని కోరారు.సిపిఎం పార్టీ నాయకత్వంలో పేదలకు ఇండ్లు,ఇండ్ల స్థలాల కోసం కోరుట్లలో,జగిత్యాల పట్టణంలో గుడిసెలు వేసి వేలాది మంది నిరుపేదలకు ఇండ్లు,ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సంవత్సరం పాటు ఉద్యమాలు చేసిందని,రైతుల గిట్టుబాటు ధరల కోసం,కార్మిక సమస్యల పరిష్కారం కోసం,రైతు భరోసా అమలు చేయాలని,ఉద్యోగ,ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేయాలని,నిరుద్యోగ సమస్యల పరిష్కారం కోసం,సామాజిక ఉద్యమాలకు అండగా నిలబడుతుందని అన్నారు.బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రైవేటీకరణ,సరళీకరణ విధానాలను గత ప్రభుత్వాల కంటే వేగంగా అమలు చేస్తుందని,కుల మతాల మధ్య చిచ్చుపెడుతూ దేశాన్ని విచ్చిన్నం చేస్తుందని అన్నారు.ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కన్వీనర్ గుగులోతు తిరుపతినాయక్, జిల్లానాయకులు గర్వందుల రమేష్,వెంకటచారి,చంద్రయ్య,మల్యాల సురేష్,మహిపాల్, రఫిక్,విజయ్,బుగ్గయ్య,తిరుపతి పాల్గొన్నారు.

# కన్న కొడుకుల నిరాదరణ

**ఆర్డీవోను ఆశ్రయించిన వృద్ధురాలు**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



తల్లిననే కనికరం లేకుండా కన్న కొడుకులు గంగారాం,నర్సయ్యలు తనకు తిండి పెట్టకుండా అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ పట్టించుకోవడం లేదని జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గ్రామానికి చెందిన బోధనపు లక్ష్మిరాజు(64) వృద్ధురాలు సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ సాయంతో జగిత్యాల ఆర్డీవో కార్యాలయంలో పిర్యాదు చేసింది.ఈ మేరకు వృద్దురాలి కొడుకులపై వయోవృద్ధుల రక్షణ,పోషణ చట్టం సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసినట్లు ఆర్డీవో కార్యాలయ పరిపాలనాధికారి తఫజుల్ హుస్సేన్ తెలిపారు.వృద్దురాలి వెంట సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ప్రతినిధులు వెల్మల ప్రకాష్‌రావు,గౌరిశెట్టి విశ్వనాథం,నక్క ఇంద్రయ్య తదితరులున్నారు.

# జిల్లా వ్యవసాయ అధికారి క్షేత్ర సందర్శన

**భారీ వర్షాలకు జరిగిన పంట నష్టం అంచనా**

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలో సోమవారం రోజు కురిసిన భారీ వర్షాలకు జరిగిన పంట నష్టాన్ని అంచనా వేయడానికి జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి రామచందర్ క్షేత్ర సందర్శన చేసి పంటనష్టం అంచనా వేశారు.వివరాల్లోకి వెళితే తాళ్లధర్మారం,రేకులపల్లి శివారులో సోమవారం కురిసిన భారీ వర్షాలకు అకాల వర్షానికి వరి పంట పొలాలు నేలకొరగా పంటలను రైతులతో కలిసి పరిశీలించి నష్టాన్ని అంచనా వేశారు.సుమారు 100-160 ఎకరాల్లో వరి పంట నష్టం 60-80 ఎకరాల్లో పత్తి నష్టం జరిగినట్లు అంచనా వేశారు.అనంతరం రైతులతో డిఏవో సమావేశం నిర్వహించి పంట నష్టం విధి విధానాల గురించి రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీర్‌పూర్ ఏఈవో అయ్యోరి రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,గ్రామ మాజీ ప్రజా



ప్రతినిధులు,రైతులు,మహిళా రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతుల కోసం జిల్లాలో ఎనిమిది కొనుగోలు కేంద్రాలు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లాలో మొక్కజొన్న రైతుల కోసం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి.మరో రెండు రోజుల్లో ప్రారంభించేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది.మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా మొత్తం 8 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు.దీంతో రైతులకు దళారుల నుండి మొక్కజొన్న రైతులకు బెడద తప్పింది.ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్‌కు రూ.2225 చొప్పున మొక్కజొన్నను కొనుగోలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుపై రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# జగిత్యాల వార్త



## పెండింగ్ బిల్లులు,డిఏలు మంజూరు చేయాలి : తపస్

**-నల్ల బ్యాడ్జీలచే నిరసన కార్యక్రమం**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఉద్యోగ,ఉపాధ్యాయులు పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సహాధ్యక్షుడు నరేంధర్‌రావు,జిల్లా అధ్యక్షుడు బోనగిరి దేవయ్యలు డిమాండ్ చేశారు.మంగళవారం జగిత్యాల పట్టణ మండలంలోని పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలచే నిరసన కార్యక్రమాలు జరిపించి మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ అత్యవసరాల కోసం దాచుకున్న జిపిఎఫ్ మొత్తం సంపాదిత సెలవు మొత్తం మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులు సప్లిమెంటరీ వేతనాల బిల్లులు ఏడాది కాలం దాటిన మంజూరు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఒక ఉద్యోగి ఇల్లు కట్టుకోవాలన్న ఇంట్లో పెళ్లి జరిపించాలన్న దాచుకున్న డబ్బులు వచ్చే పరిస్థితి లేదని వాపోయారు.రాష్ట్రంలో ఎన్నడు లేని విధంగా ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన ఐదు డిఏలు పెండింగ్‌లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వీటిని చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు ఎలిగేటి రాజేంద్రప్రసాద్,గడ్డం మైపాల్‌రెడ్డి,శ్రీధర్,జివి రామకృష్ణ,సురేంధర్,సాయిని శ్రీనివాస్,కొలుముల శ్రీనివాస్,జంగిలి గంగాధర్,దేవరకొండ శ్రీనివాస్,సిహెచ్ రమేష్,జగిత్యాల అర్బన్,రూరల్ మండలాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎస్.రాజేంధర్,రామకృష్ణ, రాజేశ్వరరావు,రమేష్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వీధి లైట్లు ఏర్పాటు చేయాలంటూ ఎంపిడివోకు వినతి

గొల్లపల్లి,ప్రభాతవార్త :



గొల్లపల్లి మండల కేంద్రంలో గల శ్రీకళ్యాణ సీతారామచంద్ర స్వామి ఆలయానికి వెళ్లే రహదారికి వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కోరుతూ ఎంపిడివో రాంరెడ్డి, ఎంపివో సురేష్ రెడ్డికి ఆలయ కమిటీ ధర్మకర్త అనంతుల భూమయ్య,అర్చకులు తిరుణహరి సత్యనారాయణ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయానికి వెళ్లే రహదారికి వీధిలైట్లు లేకపోవడం వల్ల రాత్రిపూట ఆలయ పరిసర ప్రాంతాల్లో కొంతమంది అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలిసిందని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ పరిసర ప్రాంతాల్లో చుట్టూ సిసి కెమెరాలు ఏర్పాటు చేయ సంకల్పించామని కావున అధికారులు స్పందించి ఆలయానికి వెళ్లే రహదారికి విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మండల ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకటేష్,యువ సబర్మతి యువత అధ్యక్షులు వేల్పుల రాము,రామాలయ సేవా సమితి సభ్యులు కాల్వ శ్రీనివాస్,మారం తిరుపతి పాల్గొన్నారు.

## ఘనంగా మోరపల్లిలో రేణుక ఎల్లమ్మ బోనాలు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండల రూరల్ గ్రామం మోరపల్లి గ్రామంలో మంగళవారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు ఉపవాసం భక్తిశ్రద్దలతో డప్పుచప్పుళ్ల నడుమ బోనాలు నెత్తిన పెట్టుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి విస్తరణ పనులు వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

మెట్‌పల్లి జాతీయ రహదారి విస్తరణ పనులు వేగవంతం చేయాలని, రోడ్డు విస్తరణలో కోల్పోతున్న వాటి విలువలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆయా శాఖల అధికారులు అంచనా వేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. మెట్‌పల్లి మండలం బండలింగాపూర్ గ్రామ శివారులో జరుగుతున్న రోడ్డు విస్తరణ మార్కింగ్ పనులను మంగళవారం ఆర్డీవో శ్రీనివాస్‌తో కలసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నాలుగు వరుసల జాతీయ రహదారి విస్తరణ పనులను ఫీల్డ్ ఇన్స్పెక్షన్ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విస్తరణ పనుల్లో వివిధ శాఖల వారిగా ఎవరికివారు ఎప్పటికప్పుడు పనులను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

## ఘనంగా కొమురంభీం జయంతి వేడుక

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని రాజారాంపల్లి గ్రామంలో మంగళవారం ఆదివాసి షెడ్యూల్ తెగ తోటి కుల సంఘం ఆధ్వర్యంలో కొమురంభీం 123 జయంతి వేడుక ఘనంగా నిర్వహించారు.తెలంగాణ విముక్తి కోసం అసఫ్ జహి రాజవాసానికి వ్యతిరేకంగా పోరాడిన ఆదిలాబాద్ జిల్లాకు చెందిన గిరిజనోద్యమ నాయకుడు చేసిన పోరాట స్పూర్తికి కొమురంభీం చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి నివాళులర్పించారు.తోటి కుల సంఘం పటేల్ కుర్సంగి దామోదర్ కుల పెద్ద,తోటి యువసంఘం అధ్యక్షుడు ఆత్రం శేఖర్,ఉపాద్యాక్షుడు రత్నకుమార్,కోశాధికారి ఆత్రం కార్తీక్,కుర్సంగి భావనరావు,సాగర్,ఆత్రం చక్రపాణి,రవికిరణ్,విజయ్,వంశీ,తిరుపతి,రాజేష్,స్వరాజ్,అభిషేక్ రాజ్‌కుమార్,రాజన్నల కుల సంఘం నేతలు మేర్గు జాని,జక్కుల సమరయ్య,తోటి కుల సంఘం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

మల్యాల, ప్రభాత వార్త:



రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మంగళవారం మల్యాల మండలంలో ఐకెపి ఏఎంసి ఫాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. తమ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పాటుపడుతుందని, కేంద్రాల వల్ల ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, తహశీల్ధార్ మునిందర్, మండల కాంగ్రెస్ నాయకులు ఆనంద్ రెడ్డి, ఆదిరెడ్డి, రామలింగారెడ్డి, సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన అదనపు డిఆర్‌డివో సుధీర్

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో మంగళవారం అదనపు డిఆర్‌డివో సుధీర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి సుధీర్ మాట్లాడుతూ.... రైతులు తమ ఉత్పత్తులను నేరుగా ఐకెపి కేంద్రాలకు విక్రయించాలని సూచించారు. మధ్యవర్తులు, దళారులను నమ్మి మోసపోవద్దని, మోసాలకు దూరంగా ఉండాలని రైతులకు సూచించారు. వరి ధాన్యంకు నేరుగా ఐకెపి సెంటర్ కు తీసుకువచ్చి విక్రయించాలని తెలిపారు. సన్న రకానికి ప్రభుత్వ సాయంగా క్వింటాళ్ కు రూ. 500 అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్ధార్ సురేష్, ఎంపిడివో బాబు, అగ్రికల్చర్ ఆఫీసర్ లక్ష్మారెడ్డి, ఎస్ఐ వీరభద్రారావు, ఏపిఎం నారాయణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హోంగార్డు కుటుంబానికి పోలీసుల ఆర్థిక సహాయం

మెట్‌పల్లి, ప్రభాతవార్త :



మెట్‌పల్లి పట్టణానికి చెందిన హోంగార్డు సబ్బురాజు ఈ నెల 10న రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా.. పట్టణంలో ఆయన ఇంటికి వెళ్ళి, వారి కుటుంబ సభ్యులకు డిఎస్పీ ఉమామహేశ్వర రావు, సీఐ నిరంజన్‌రెడ్డిలు మెట్‌పల్లి పోలీసుల తరపున మంగళవారం రూ. 50 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కాగా సుబ్బరాజు జగిత్యాలలో హోంగార్డు విధులు నిర్వహించే వాడని, కుటుంబ ఆర్థిక పరిస్థితి ఆలోచించి సహాయం అందించామని, కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని డిఎస్పీ, సీఐలు తెలిపారు.

## డ్రైనేజీ పనుల ప్రారంభం

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు ఆబాది జమ్మికుంటలో, మున్సిపల్ పరిధిలోని 25వ వార్డులో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్, కౌన్సిలర్ బచ్చు మాధవి శివ శంకర్ తో కలిసి డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎండి. అయాజ్, మున్సిపల్ ఏఈ, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, బిఆర్‌ఎస్ నాయకులు భోగం వెంకటేష్, నవీన్, పంజాల అనిల్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### - మృతుని కుటుంబానికి పరామర్శ....

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మున్సిపల్ కార్మికుడు ఎర్ర రాజకొమురయ్య కుటుంబాన్ని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎండి. అయాజ్, కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్, నాయకులు భోగం వెంకటేష్ నివాళులు అర్పించారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గెల్లు లస్మయ్య గత కొన్ని నెలల క్రితం అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ ఆర్థిక సహాయం కోసం సిఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సహాయంతో అదే గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కర్ర భగవాన్ రెడ్డి 40వేలు మంజూరి చేయించగా మంగళవారం చెక్కు రాగా భగవాన్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు హకీమ్, బూత్ అధ్యక్షులు మండల రాజయ్య తో పాటు తదితరులు బాధితునికి అందజేశారు.



## ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలు

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మండలంలోని విట్టంపేట, ఆరపేట గ్రామాల్లో పశువైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది. మండల పశువైద్య అధికారిణి డాక్టర్ మనీషా పటేల్ తెలిపారు. ఈ టీకా వల్ల పాల ఉత్పత్తి తగ్గడం, గర్భస్రావం జరగవని అపోహలు మానీ కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో నిర్వహిస్తున్న ఈ ఉచిత టీకాల కార్యక్రమంని అందరూ వినియోగించుకుని వ్యాధి నిర్మూలనకు సహాయ పడాలని మనీషా పటేల్ కోరారు. కావున పాడి రైతులు గేదెలు, ఆవులు, ఎద్దులు, మూడు నెలలు పైబడిన దూడలకు టీకా తప్పకుండా వేయించి వ్యాధి రాకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, రమ, రమణయ్య, ఖాజా చిరంజన్, మోహన్, దిలీప్ రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులు సాధించిన వారిని సన్మానించిన పూర్వ విద్యార్థులు

మల్లాపూర్, ప్రభాతవార్త:

మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన గణపతి,



నరేందర్, రాజు, గుగ్గిళ్ళ నాగరాజులు ఇటీవలే ప్రభుత్వం నిర్వహించిన డిఎస్సీలో జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ ర్యాంకుల సాధించి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారితో పాటు విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు, క్లాస్మెట్స్ వారిరువురని ఫ్రెండ్స్ స్టార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదిగి రాబోయే విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తయారు చేసి సమాజానికి దిక్సూచిల పనిచేసే ఉపాధ్యాయ వృత్తికి ఎంపిక కావడం చాల గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, లక్ష్మీనారాయణ, మారుతి, శేఖర్, మమత, అరుణ, స్వాతి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన బిజెపి నాయకులు

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండల కేంద్రానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన బిజెపి కార్యకర్త జిల్లెల రమేష్ భార్య గత మూడు సంవత్సరాలుగా కిడ్నీ సంబంధిత వ్యాధీతో బాధపడుతూ అనేక డబ్బు ఖర్చు చేసి ఆసుపత్రులు తిరిగి మంచానికి పరిమితమై వ్యాధీ నయం కాక మంగళవారం మృతి చెందింది. కాగా ఈ విషయాన్ని తెలుసుకున్న మల్యాల మండలం బిజెపి అధ్యక్షులు నేరెళ్ళ శ్రావణ్ రెడ్డి, బిజెపి జిల్లా పార్లమెంట్ కమిటి ఆదేశాల మేరకు రమేష్ భార్య అంత్యక్రియలకు కావాల్సిన ఏర్పాట్లను తన సొంత ఖర్చులతో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణ్ మాట్లాడుతూ.... పార్టీకి సేవ చేసిన కార్యకర్తకు కష్టాలు వచ్చినప్పుడు అండగా నిలవడం బిజెపి పార్టీ ధ్యేయమని, కార్యకర్తలకు అండగా పార్టీ నిలుస్తుందని తెలిపారు.

# పని చేసింది ఒకరు... డబ్బులు జమా అయ్యింది మరొకరి ఖాతాలో

**- లింగంపేటలో ఉపాధి హామీ కూలి డబ్బులు పక్కదారి**

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం లింగంపేట గ్రామానికి చెందిన కర్ల నర్సయ్య అనే నిరుపేద కూలీ కేంద్ర ప్రభుత్వం నిర్వహించే 100 రోజుల పనిలో భాగంగా గ్రామంలో ఉపాధి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అయితే ఎంతో కష్టపడి ఎండనక, వాననక 45 రోజులుగా పని చేసిన తన కూలీ డబ్బులు తన ఖాతాలో కాకుండా రుద్రంగి మండల కేంద్రానికి చెందిన ఇదే పేరు గల మరో కర్ల నర్సయ్య అనే వ్యక్తి ఖాతాలో 9350 రూపాయలను అధికారులు జమా చేసినట్లు బాధితుడు వాపోయాడు. ఈ విషయంపై రుద్రంగికి చెందిన కర్ల నర్సయ్యను అడుగగా, ముందు సరే అని, ఆ తర్వాత ససేమిరా అనటంతో చేసేదేమీ లేక మండల ఎంపిడిఓ, ఎంపిఓలకు తన గోడు వెళ్లబోసుకున్నాడు. డబ్బుల జమా విషయంలో పొరపాటును గమనించిన



అధికారులు కష్టపడి పని చేసిన లింగంపేటకు చెందిన నర్సయ్యకు డబ్బులు రికవరి చేసి జమా చేస్తామని హామీ ఇచ్చారు. అయితే ఉపాధి హామీ పథకంలో లింగంపేటకు చెందిన వ్యక్తిపని చేస్తే రుద్రంగికి చెందిన అదే పేరు గల మరో వ్యక్తి ఖాతాలో డబ్బులను జమా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

# ప్రారంభానికి ఆరోగ్య కేంద్రాన్ని సిద్ధం చేయాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభానికి సిద్ధం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. చందుర్తి మండల కేంద్రంలో రూపాయలు 1కోటి 56లక్షల నిర్మాణం అవుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణ పనులను కలెక్టర్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి భవనంలో అన్ని గదులు, ఆవరణను క్షుణ్ణంగా పరిశీలించారు. దవాఖాన ఆవరణను శుభ్రం చేయించాలని ఎంపిడిఓను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రి భవనంలో తుది దశ పనులను త్వరగా పూర్తి చేసి ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. వీలైనంత తొందరగా ప్రజలకు నూతన ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకు రావాలని కోరారు. పాత భవనం నుంచి నూతన భవనంలోకి వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని వైద్యాధికారిని ఆదేశించారు. చందుర్తి ఆసుపత్రి పనులు వేగవంతంగా జరగడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బి డిఈ శాంతయ్య, జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ తదితరులున్నారు.




## ప్రమాదకరంగా రహదారి

**- పట్టించుకోని అధికారులు**

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో బావుసాయిపేట గ్రామానికి వెళ్లే రహదారిలో కల్వర్టు వద్ద గత నెల రోజులుగా కురిసిన వర్షాలకు రోడ్డు కొట్టుకుపోయి ప్రమాదకరంగా మారింది. నెల రోజుల నుంచి ఆర్అండ్‌బి అధికారులు ఈ రహదారిని పట్టించుకోకపోవడంతో పలువురు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రతి సంవత్సరం వర్షాకాలం రహదారికొట్టుకుపోవడం జరుగుతుంది. ఇప్పటికైనా కల్వర్టు వద్ద రహదారికి మరమ్మత్తులు చేపట్టాలని గ్రామ ప్రజలు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను కోరుతున్నారు.

## కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వై. శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలోని పలు రికార్డులను తనిఖీ చేసి, విద్యార్థుల హాజరు రిజిస్టర్లను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కళాశాల అధ్యాపకులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులందరూ క్రమం తప్పకుండా కళాశాలకు హాజరయ్యే విధంగా చూడాలని అన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. కళాశాలలో విద్యార్థుల మౌళిక వసతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాలు (ఫర్టిలైజర్) షాపులను మంగళ వారం జిల్లా వ్యవసాయా ధికారిని అఫ్జల్ బేగం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీ లించి, ఎప్పటికప్పుడు ఎరువుల వివరాలను బోర్డుపైన ధరల పట్టికతో సక్రమంగా నిర్వహిం చాలని అన్నారు. రైతులు తీసుకున్న ప్రతి ఎరువులకు, విత్తనాలకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని, ఎరువుల అమ్మకాలను ఈపిఓఎస్ యంత్రాల ద్వారానే నిర్వహించాలని దుకాణ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి దుర్గ రాజు తదితరులున్నారు.

## ప్రభుత్వ పాఠశాల ఆకస్మిక తనిఖీ

చందుర్తి, ప్రభాతవార్త.




చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను మంగళవారం జిల్లా విద్యాధికారి రమేష్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను, తరగతి గదులను సందర్శించారు. పాఠశాల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఉపాధ్యాయుల బోధన తీరును విద్యార్థుల వద్ద అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని అన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనం మెనూను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వి.వినయ్ కుమార్ పాల్గొన్నారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలి ఎస్పీ అశోక్ కుమార్‌కు ఫోన్ చేసిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల ఎస్పీకి ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ ఫోన్ చేసి మారు గంగారెడ్డి హత్యపై ఆరా తీసారు.నిందితులను కఠినంగా శిక్షించాలని హత్యలో ప్రమేయం ఉన్న ఏ ఒక్కరినీ వదలొద్దని ఆదేశించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## జాతీయ బిసి సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల అధ్యక్షులుగా పర్శ రాములు

చందుర్తి, ప్రభాతవార్త.

రాజన్న సిరిసిల్ల జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన మ్యాకల పర్శ రాములు నియామకమయ్యారు. హైదరాబాద్‌లో మంగళవారం బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, మాజీ రాజ్య సభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ చేతుల మీదుగా మ్యాకల పర్శ రాములు నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు మ్యాకల పర్శ రాములు మాట్లాడుతూ జిల్లాలోని బిసి సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. బిసిలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. తన నియామకానికి కృషి చేసిన జాతీయ, రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం కన్వీనర్ బుజ్జ కృష్ణ, జాతీయ బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గురిగే మల్లేష్, జాతీయ బిసి సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిగుర్ల శ్రీనివాస్, బిసి నాయకులు యాస స్వామి, మారుపాక సతీష్, గాజుల మోహన్ తదితరులున్నారు.



# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## -- పలు వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి
## -- మొలంగూర్ ప్రాథమిక ఆరోగ్య సబ్ సెంటర్ ప్రారంభం
## -- కేశవపట్నం ప్రాథమిక ఆరోగ్య సబ్ సెంటర్ కు భూమి పూజ

*శంకరపట్నం, ప్రభాత వార్త:*

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, తెలంగాణ రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి రైతులను అభివృద్ధిలో నడిపించాలన్నదే సంకల్పమని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. మండలంలోని తాడికల్, మొలంగూర్, గద్దపాక, ఆముదాలపల్లి, మెట్‌పల్లి, లింగాపూర్, కొత్తగట్టు గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలతో పాటు ప్రాథమిక ఆరోగ్య సబ్ సెంటర్ ను కేశవపట్నం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య సబ్ సెంబర్ కు భూమి పూజకు అధికారులు, మండల నాయకులతో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుడూ... వరి ధాన్యానికి మద్దతు ధరగా 2320 రూపాయలు, 33 రకాల సన్నరకం ధాన్యానికి క్వింటాల్ కు 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు వరి ధాన్యాన్ని శుభ్రం చేసి 17 మ్యాచర్ వచ్చే విధంగా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం నియమ, నిబంధనలకు అనుగుణంగా వరి ధాన్యం కొనుగోలు జరిగే విధంగా చూడాలని, రైతులకు ఇబ్బంది ఉన్న తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రతిపక్షాలు రైతు భరోసా ఇస్తలేరని దుష్ప్రచారం చేస్తున్నారని, గత ప్రభుత్వంలో గుట్టలను బీడు, పోరంబోకు భూములకు, చెట్లకు కూడా రైతుబంధును ఇచ్చి వేల కోట్ల రూపాయలను నాయకులు దండుకున్నారన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం రైతు కొనుగోలు కేంద్రాలలో ఐదు నుండి 10 కిలోల వరకు తరుగు తీసి రైతులను నడ్డివిరిచారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కొరకే ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ భక్తుల భాస్కర్, ఇంచార్జీ ఎంపిడివో నరేందర్, డిఎంహెచ్‌వో డాక్టర్ సుజాత, డిప్యూటి డిఎంహెచ్‌వో డాక్టర్ చందు నాయక్, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ భాస్కర్, మాజీ జడ్‌పిటిసి బత్తిని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపగోని బసవయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గట్టు తిరుపతి, మత్స్య గిరింద్ర స్వామి దేవాలయ చైర్మన్ ఉప్పుగల్లు మల్లారెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సంఘం చైర్మన్లు కేతిరి మధుకర్ రెడ్డి, పొద్దుటూరు సంజీవ రెడ్డి, గుర్రాల తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ నరహరి వెంకట రమణ రెడ్డి, మాజీ చైర్మన్ హనుమంత రావు, డైరెక్టర్లు దొంగల రాముడు, కలకుంట్ల సత్యనారాయణ రావు, సంఘం సీఈవో పోలు వీరస్వామి, అసిస్టెంట్ సీఈవో వేణుమాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొరిమి ఉదయ్ కుమార్, కీసర సంపత్, కీసర వెంకటేష్, జనగాం శ్రీనివాస్, కల్లెపల్లి రాజ య్య, బండారు తిరుపతి, నాంపల్లి తిరుపతి, దేవునికి ఇష్టయ్య, జంపయ్య, జనగాం రాజయ్య, దుర్గపు తిరుపతి, నిస్సా ముద్దీన్ పాల్గొన్నారు.





# మత్స్యకారుల సమగ్రాభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న క్రాంతి

## - మత్స్యకారుల ఐక్యతకు నిరంతర కృషి
## - చేపపిల్లల పంపిణీలో తనదైన శైలీలో పోరాటం

*మంథని - ప్రభాతవార్త*

మత్స్యకార వృత్తిపైన ఆదారపడి జీవించే మత్స్యకారులకు ప్రభుత్వ పక్షాన అన్ని రకాల పథకాలు అందేవిధంగా మత్స్యకార సొసైటీ ద్వార పోరాటం చేస్తూ మత్స్యకారుల హక్కుల కోసం ముందుండి వారికి అన్ని విధాలుగా అండగా ఉంటూ వారిలో ఐక్యతను తీసుకవస్తూ అందరి మన్నలను పొందుతున్న మంథని మత్స్యసహకార సంఘం అద్యక్షుడు జిల్లా డైరక్టర్ పోతరవేణి క్రాంతికుమార్‌కు జిల్లా మత్స్యకారులందరు బాసటగా నిలుస్తున్నారు. గత కొన్ని సంవత్సరాల మత్స్యకారుల పక్షాన పోరాటం చేస్తూ మంథని మత్స్యసహాకార సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికకావటంతో పాటు పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల వారిని కలుపుకపోతు ప్రభుత్వంలో ఏపార్టీ ఉన్నను వారి వద్దకు వెళ్లి మత్స్యకారులకు సంబంధించిన పథకాలను అదేవిధంగా వారికి కావలసిన అవసరాలను తీర్చటంలో ముందుంటున్నాడు. దీనిలో భాగంగా మంథని మార్కెట్‌లో మత్స్యకార భవనాన్ని గత ప్రభుత్వంలో ఉన్న ప్రజాప్రతినిధులతో మాట్లాడి నిదులు మంజూరు చేయించి మత్స్యకారులకు అన్నివిధాలుగా ఉపయోగ పడే విధంగా భవవాన్ని అందుబాటులోకి తీసువచ్చాడు. మత్స్యకారులకు ఉచితంగా చేపపిల్లలను పంపిణీ చేయాలని అదికూడ సకాలంలో నాణ్యమైన చేపపిల్లలను అందించాలని లేని పక్షంలో వారికి నగదును బదిలీ చేయాలని గత కొంత కాలం నుండి క్రాంతికుమార్ పోరాటం చేస్తున్నారు. ఇదే క్రమంలో ఇటీవల మంథనికి రాష్ట్ర మత్స్యశాఖచైర్మన్ సాయి కుమార్ మంథనిలోని తమ్మచెరువులో చేపపిల్లలను వేయటానికి వచ్చిన సందర్భంగా మంథని ప్రాంతంలోని మత్స్యకారులకు జరుగుతున్న అన్యాయాన్ని చైర్మన్ దృష్టికి తీసుక వచ్చారు. సకాలంలో మత్స్యకారులకు చేప పిల్లలను పంపిణీ చేయని పక్షంలో వారికి దిగుబడులు రావని వృదా అవుతాయని తెలిపారు. వెంటనే నాణ్యమైన చేపప్లిలను పంపిణీ చేసే విధంగా సంబంధిత కాం ట్రాక్టర్‌కు ఆదేశాలు ఇవ్వాలని కోరటంతో వెంటనే రాష్ట్ర చైర్మన్ సాయికుమార్ సదరు కాంట్రాక్టర్‌కు ఆదేశాలు ఇచ్చారు.. చైర్మన్ ఆదేశాల మేకకు మంథని గత నాలుగు రోజుల క్రితం చేపపిల్లలను తీసుకుని వాహనం రాగా అక్కడికి స్థానిక మత్స్యకారులతో వెళ్లి మత్స్యపారిశ్రామిక అధ్యక్షుడు క్రాంతికుమార్ చేపపిల్లలు నాసిరకమైని అదేవిధంగా చిన్నసైజు ఉన్నవి కావటంతో కాంట్రాక్టర్‌తో తీవ్రస్తాయిలో వాగ్వాదం పెట్టుకుని చిన్న సైజు చేపపిల్లలు నాణ్యత లేకుండా ఇవ్వటంతో అవి బతికి బట్టకట్టలేవని కప ్పలకు ఆహారంగా మారుతాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జూన్, జూలై నెలలో చెరువులో పిల్లలను పోస్తే నేటికి 400 గ్రాముల వరకు పెరుగుతాయని ఇప్పుడు వేసిన చేపపిల్లలు కప్పలకు పెద్దచేపలకు ఆహారంగా మారుతాయని అని చేపపిల్లతో వచ్చిన లారీని మత్స్యకారులతో కలసి తిప్పిపంపించాడు. ఇదే క్రమంలో రాష్ట్ర ఫిషరిస్ చైర్మన్ సాయికుమార్‌ను కలసి మంథనిలో ఉచిత చేపపిల్లల పంపినిలో చిన్నసైజుచేప పిల ్లలను పంపిణి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న మంథని కె సొసైటీకి సంబంధించిన నూతన సభ్యత్వాలను త్వరగా అందించాలని కోరారు ఈ విధంగా మంథని ప్రాంత మత్స్యకారుల వెన్నంటి వారి సమస్యలను పరిష్కారంలో ముందున్న క్రాంతి కుమార్‌ను జిల్లాలోని మత్స్యకారులు అబినందిస్తున్నారు.



**- మత్స్యకారుల సమస్యల కోసం నిరంతరం పోరాటం**
**- జిల్లా డైరక్టర్ పోతరవేణి క్రాంతి కుమార్**

పెద్దపల్లి జిల్లాలోని మత్స్యకారుల సంక్షేమకోసం వారికి దక్కాల్సిన హక్కుల కోసం తాను నిరంతరం పోరాటం చేస్తానని పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పెద్దల వద్దకు వెళ్లి మత్స్యకారులకు అండగా ఉంటానని జిల్లా మత్స్యపారిశ్రామిక డైరక్టర్, మంథని సొసైటీ అధ్యక్షుడు పోతరవేణి క్రాంతికుమార్ అన్నారు. మంథని ప్రాంతంలో 13 సొసైటీలతో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని సొసైటీల మత్స్యకారుల సమస్యల పరిష్కారం కోసం అందరిని కలుపుకుని జిల్లా అధ్యక్షునితో పాటు తాము ముందుంటామని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో మత్స్యకారులకు దక్కాల్సిన హక్కులపైన పోరాటం చేస్తామన్నారు.



# పోచమ్మ గుడికి 2 లక్షల 50వేల విరాళం అందజేసిన మడ్డి ఎల్లయ్య గౌడ్

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండల కేంద్రంలో నూతనంగా పోచమ్మ గుడి నిర్మాణం చేపట్టగా పోచమ్మ గుడి కమిటి సభ్యులు విరాళ సేకరణ కు గోదావరఖనికి




బయలుదేరగా ఓదెల గ్రామానికి చెందిన మడ్డి ఎల్లయ్య గౌడ్ ను అదే విధంగా పల్లెర్ల రాజేశం లను కలవగా వారు వెంటనే స్పందించి మడ్డి ఎల్లయ్య గౌడ్ 2 లక్షల 50వేలు, పల్లెర్ల రాజేశం 50వేలు పోచమ్మ గుడి నిర్మాణానికి విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వెంటనే స్పందించి విరాళం ఇచ్చిన మడ్డి ఎల్లయ్య గౌడ్ కు అదే విధంగా పల్లెర్ల రాజేశం కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ విరాళం సేకరణలో చీకట్ల మొండయ్య, బోడకుంట చిన్నస్వామి, పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, ముద్దసాని కుమారస్వామి, డాక్టర్ కె. సతీష్, తీర్థాల రాజారం, కానిగంటి శంకరయ్య, మంద కొమురయ్య, బోడకుంట నరేష్, కొండ్ర లక్ష్మణ్, రాపల్లి రాజయ్య, అల్లం సతీష్, పెండం రాములు, ఇందుర్తి శ్రీనివాస్, రామినేని రామ చంద్రం, దాసరి కోటి, చెరుకు శంకరయ్య, మాచర్ల రాజు పాల్గొన్నారు.

# ప్లాట్ల క్రమబద్ధీకరణను పరిశీలించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల పట్టణంలో ప్లాట్ల క్రమబద్ధీకరణ నిమిత్తం జరుగుతున్న ఫీల్డ్





వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్లాట్ల క్రమబద్ధీకరణను త్వరితగతిన పూర్తి చేయాలని, శికం భూములలో లేని ప్లాట్లను, రెవెన్యూ పరంగా ఎలాంటి ఇబ్బంది లేని ప్లాట్లను క్రమబద్ధీకరించాలని, ప్రజలు ఇట్టి ప్లాట్ల క్రమబద్ధీకరణను వినియోగించుకోవాలని తెలిపారు. వీరి వెంట మున్సిపల్ కమీషనర్ చిరంజీవి, టిపివో శ్రీనివాస్, టిపిఎస్ ప్రవీణ్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# భూసేకరణపై గూగుల్ మీట్

## హాజరైన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలో ఎన్‌హెచ్(వో) కింద హైబ్రీడ్ యాన్యుటీ విధానంలో ఆర్మూర్ టు మంచిర్యాల ఇంటర్ కారిడార్ (ఐసిఆర్) ఎన్‌హెచ్-63ని నాలుగు వరుసల రహదారి ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల సెక్షన్ అభివృద్ధి. ఎన్‌హెచ్ఎఐ ప్రాజెక్టు భూసేకరణ స్థితిపై సిఎస్‌టిఆర్ అండ్ బి సమీక్ష గూగుల్ మీట్ ద్వారా నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్. ఆర్డీవో శ్రీనివాస్, తహశీల్దార్‌లు, జిల్లా సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సైన్స్ మ్యూజియం పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ ప్రభాతవార్త

సైన్స్ మ్యూజియం పనులు నాణ్యతతో వేగవంతం పూర్తి చేయాలని జిల్ల కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను అదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సైన్స్ మ్యూజియం పనులను మంగళవారం కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ వేగవంతంగా నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు. సోలార్ వ్యవస్థ నమూనా గది మాదిరి రూపొందించాలని అన్నారు. బయో లిమినస్ గదిని ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. మ్యూజియం గదుల్లో మైనర్ రిపేర్లు పూర్తి చేయాలని అన్నారు. డైనోసార్ బొమ్మను ఖాళీ స్థలంలోకి తరలించాలని అన్నారు. గదుల డిజైన్‌లపై ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం డిఐఈవో కార్యాలయం పరిశీలించారు. కార్యాలయంలోని ఖాళీగా ఉన్న భవనాలు గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలో గదులను సద్వినియోగం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సైన్స్ అదికారి జైపాల్ రెడ్డి, పంచాయితీరాజ్ ఈఈ చంద్రశేఖర్, డిఐఈవో జగన్మోహన్ రెడ్డి, ఏవో సుధాకర్, సూపరిండెంట్ బల్వీర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పించేందుకు కృషి

### పట్ట భద్రుల ఎమ్మెల్సి అభ్యర్థి అల్ఫోర్స్ చైర్మన్ నరేందర్ రెడ్డి

కరీంగనర్ టౌన్ ప్రభాత వార్త

నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానాన్ని పట్ట భద్రుల ఎమ్మెల్సి అభ్యర్థి అల్ఫోర్స్ చైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పట్టభద్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎమ్మెల్సి ఎన్నికలో మద్దతు ప్రకటించాలని కోరారు. 34 సంవత్సరాలు విద్యారంగంలో అనేక విశిష్ట సేవలు అందించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు క్రమశిక్షణ విలువతో కూడిన విద్యను అందించడం జరిగిందని అన్నారు. ఉద్యోగులు, నిరుద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానాన్ని అన్నారు. విద్యరంగ సమస్యలపై మండలిలో గలమేత్తుతనని అన్నారు. రాజకీయ నాయకులు పట్టభద్రుల సమస్యలు గాలి వదిలేశారని అవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో నిరుద్యోగ సమస్య అధికంగా ఉందని అన్నారు. నిరుద్యోగులంతా నిరాశ నిస్పహలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యాశాఖలో చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు. ప్రవేటు డిగ్రీ కాళాశాలల 3 సంవత్సరాల నుండి స్కాలర్ షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు విడుదలకు ఎదురు చూడడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు పట్టభద్రుల ఓటరుగా నవంబర్ 6లోగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. హెల్త్ కార్డుల మంజురు కోసం కృషి చేస్తానని అన్నారు.



## పారమిత పాఠశాలలో ఘనంగా మేధో సంపత్తి దినోత్సవం

కరీంనగర్ రూరల్ ప్రభాతవార

పారమిత పాఠశాలలో మేధో సంపత్తి దిన్సోవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో విద్యార్థులు జాతీయ మేధో సంపత్తి దినోత్సవాన్ని జరుపుకున్నారు. భారత ప్రభుత్వ వాణిజ్యం మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ అధ్వర్యంలో ఇండియన్ పేటెంట్ కార్యలయం సిఎస్ఐఆర్ అన్‌లైన్ విధానంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నితిన్ తివారి హెడ్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టి గ్రూప్ మరియు ఐపిఆర్ లైసెన్సింగ్ ఎగ్జిక్యూటివ్ నిధి చద్దా ప్రసంగించారు. అన్‌లైన్‌లో వందలాది మంది విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులు మరియు అధ్యాపకులలో మేధో సంపత్తి సంస్కృతి మరియు అవిష్కరణలను ప్రోత్సహించడానికి శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధన పరిషత్తు ఉపయోగపడుతుందని అన్నారు. మేధో సంపత్తి హక్కు ఉత్సవం ప్రభుత్వం యొక్క ముఖ్యమైన కార్యక్రమాలలో ఒకటి పారమిత విద్యాసంస్థల చైర్మన్ ప్రసాద్ అన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను చైర్మన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిడు గోపి కృష్ణ, హన్మంతరావు, ఐపిఆర్‌ప్రోగ్రాం కో ఆర్డినేటర్ లలిత్ మోహన్, నాగరాజు, రాము, ఉపాధ్యాయిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిసెంబర్ నాటికి జిల్లా పరిషత్ గ్రాంట్స్‌ను పూర్తి స్థాయిలో వినియోగించాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### - జిల్లా పరిషత్ గ్రాంట్స్‌పై రివ్యూటీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



డిసెంబర్ నాటికి జిల్లా పరిషత్ గ్రాంట్స్‌ను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా పరిషత్ గ్రాంట్స్‌పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లా పరిషత్ గ్రాంట్స్‌లో మంజూరై పెండింగ్ ఉన్న అభివృద్ధి పనులు, ఇంకా ప్రారంభం కానీ అభివృద్ధి పనులను వెంటనే గ్రౌండ చేస్తూ డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రాంట్స్‌లో మంజూరు చేసిన పనులలో ఏదైనా అనవసరపు పనులు ఉంటే మండల స్థాయిలో సమావేశం నిర్వహించి, ఆ పనిని మాడిపై చేసుకోవాలని, డిసెంబర్ నాటికి పనులు పూర్తి చేయాలని, అందుబాటులోని నిధులను ఎక్కడా వృథా కాకుండా పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, ఈఈ పంచాయతీ రాజ్ గిరీష్ బాబు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.



## యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన కమ్ లైవ్ షో

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

ప్రభుత్వ మహిళా అటామస్ డిగ్రీ కళాశాల, యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యలో నిర్వహించిన అవగాహన కమ్ షోలో విద్యార్థిలను రాష్ట్రాల వారీగా దుస్తులు, ఆహార పదార్థాలను అందజేశారు. యువ టూరింజం క్లబ్ కోఆర్డినేటర్ నాజియా రెహమాన్ విద్యార్థులకు పర్యాటక ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 90 మందికి పైగా విద్యార్థులు, అధ్యాపకులు డాక్టర్ అఫ్సారీ ఉస్మానీ, డాక్టర్ ఎన్ .రమాదేవి, పి.స్వరూప, జి రాధ, అర్జియాసుల్తానా, జబీన్ సుల్తానా, టి.పుష్పలత, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.



## రోడ్డు వెడల్పుకు ప్రజలందరూ సహకరించాలి

### -- గ్రామం మరింత అభివృద్ధి చెందుతుంది

### -- ఎమ్మెల్యే విజయ రమణ రావు

ఓదెల, ప్రభాత వార్త:

రోడ్డు వెడల్పుకు ప్రజలందరూ సహకరిస్తే గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు పేర్కొన్నారు. ఓదెల మండల కేంద్రంలో రోడ్డు వెడల్పులో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే విజయ రమణ రావు స్థానిక నాయకులతో, ప్రజలతో పాటు కాంట్రాక్టర్లు, అధికారులతో కలిసి రోడ్డును సమీక్షించారు. మడక రోడ్డు నుండి శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయానికి వెళ్ళే రోడ్డుకు టేప్ తో కొలతలు కొలిచి 36 ఫీట్లకు మార్కింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎన్నో ఏళ్ళుగా ప్రజలు మండల కేంద్రానికి పోవాలంటే రోడ్డు వెడల్పు లేక నానా అవస్థలు పడేవారని, మడక నుండి ఓదెల మల్లిఖార్జున స్వామి దేవాలయం వెళ్ళే ప్రధానమైన రహదారి వెడల్పు కోసం 40 ఫీట్ల పర్మిషన్ ఇచ్చారని, రోడ్డు వెడల్పు కోసం నాయకులు, గ్రామస్థులు ముందుకు వచ్చినందుకు చాలా సంతోషమని, గ్రామస్థుల అభిప్రాయం ప్రకారం 36 ఫీట్లు నిర్ణయించడంతో రోడ్డు వెడల్పు అయిన వెంటనే డ్రైనేజీ నిర్మాణం పనులు చేపడతామని, గ్రామస్థుల సమిష్టిగా ఉండి వారి సహకారంతో రోడ్డు వైండింగ్ పనులు ముందుకు పోవడం జరుగుతుందని, రోడ్డు వెడల్పు అయిన తర్వాత డ్రైనేజీ నిర్మాణం పనులు చేపడతామని, అదే విధంగా రోడ్డు వెడల్పు కార్యక్రమం 3 లేదా 4 రోజులలో పనులు చేపడతారని, ఈ వెడల్పు కార్యక్రమానికి రాజకీయాలకు అతీతంగా గ్రామ ప్రజలు, నాయకులు అందరూ కలిసికట్టుగా సహకరించి విజయవంతం చేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ వీర బుచ్చయ్య, ఎంపిడివో జి. తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, చీకట్ల మొండయ్య, మాజీ ఎంపిటిసిలు బోడకుంట చిన్నస్వామి, బోడకుంట శంకరయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ గోపు నారాయణ రెడ్డి, నాయకులు పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, గోపతి సదానందం, చింతం కుమారస్వామి, తీర్థాల వీరయ్య, నాగపురి రవి, గడిగొప్పుల సంతోష్, మంద కొమురయ్య, కొంద్ర లక్ష్మణ్, మీనుగు సంతోష్, గడిగొప్పుల నరేష్, చెరుకు మహేష్, రాచర్ల ఓదెలు, రాచర్ల రమేష్, రేగుల సదానందం, రాచర్ల ప్రభాకర్, వంగ రాజమల్లు, పిట్టల నరసింహ, రాచర్ల రాకేష్, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



## ఉప్పల్ బాలికల వసతి గృహంలో ఆకస్మిక తనిఖీలు చేసిన ఎంపిడివో గుండె బాబు

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలోని బాలికల ఎస్‌సి హాస్టల్ ను ఎంపిడివో గుండె బాబు మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపిడివో గుండె బాబు హాస్టల్ లోని మౌళిక వసతులను పరిశీలించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా హాస్టల్ లో మౌళిక వస్తువులతు సదుపాయాలను పరిశీలించారు. హాస్టల్ విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని ఆదేశించారు. రికార్డులను తనిఖీ చేసి పిల్లలకు



ఇస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. హాస్టల్ అభివృద్ధికై ఉన్నతాధికారులకు నివేదిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి డాక్టర్ ప్లవాన్ మంజుందార్, గ్రామ కార్యదర్శి బైరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించిన శంకరయ్య

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల గ్రామానికి చెందిన మెరుగు శంకరయ్య(63) గుండెపోటుతో మరణించగా ఆయన మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ ప్రాంతంలో ప్రైవేట్ ఎలక్ట్రిషియన్ గా పనిచేస్తుండేవాడు. మంగళవారం గుండెపోటుతో మృతి చెందగా ఆయన నేత్రాలను దానం చేస్తే ఇద్దరికి చూపును ప్రసాదించవచ్చని, మృతుని కుటుంబ సభ్యులకు వారి దగ్గరి బంధువు సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మేరుగు భీష్మాచారి అవగాహన కల్పించారు. దీంతో స్పందించిన కుటుంబ సభ్యులు నేత్రదానంకు అంగీకరించగా భీష్మాచారి ఆధ్వర్యంలో మృతుని నేత్రాలను సేకరించి హైదరాబాద్ లోని ఐ ఇనిస్ట్యూట్ కు తరలించారు. ఇంటి పెద్దను కోల్పోయిన దు:ఖంలో కూడా ఆయన నేత్రాలను దానం చేసిన మృతుని భార్య అరుణ, కొడుకులు, కోడళ్ళు రాజేంద్ర ప్రసాద్ సౌజన్య, ప్రవీణ్ కుమార్, రాజేశ్వరి, కూతురు అల్లుడు ప్రవళిక మహేందర్ ను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి. శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ లింగమూర్తి, గౌరవ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి మేరుగు భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కెఎస్ వాసు, క్యాతం మల్లేశం, మేర్గ సారంగం, బైరి వినోద్ తదితరులు అభినందించారు.

## పెండింగ్ లో ఉన్న డిఏ, పిఆర్‌సి లను వెంటనే ప్రకటించాలి

బోయినిపల్లి, ప్రభాత వార్త:

ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న ఐదు డిఏ, పిఆర్‌సి లను వెంటనే ప్రకటించాలని తాపస్ జిల్లా అధ్యక్షులు గసికంటి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం బోయినిపల్లి మండలం నర్సింగాపూర్ గ్రామంలో పిఆర్‌సిలను వెంటనే ప్రకటించాలని ఉపాధ్యాయ సత్యాగ్రహ దీక్ష కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించిన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు నెలల లోపు పెండింగ్ లో ఉన్న డిఏ లను, పిఆర్‌సి లను



అమలు చేస్తామని చెప్పి చేయకపోవడం ఉపాధ్యాయులను మోసం చేయడమే అని అన్నారు. తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వి. జగన్‌మోహన్, జిల్లా నాయకులు గిరిధర్, వెంకట రెడ్డి, మండల బాధ్యులు ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ధర్మయుద్ధ సభను విజయవంతం చేయాలి

### ఎస్సీ వర్గీకరణ తక్షణమే అమలు చేయాలి

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా వెల్గటూర్,ఎండపల్లి ఉమ్మడి మండలాలు ఈనెల 27న జగిత్యాల జిల్లాలో జరిగే ధర్మయుద్ధ మహాసభను విజయవంతం చేయాలని,ఎస్సీ వర్గీకరణను తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే ఉద్యోగ విద్య అవకాశాల్లో అమలు చేయాలని,లేదంటే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి మోకనపల్లి సతీష్,ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షులు చెన్న కుమారస్వామిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం వెల్గటూర్ మండలంలోని కిషన్‌రావుపేట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణలో ఉమ్మడి వెల్గటూర్ ఎండపల్లి మండలాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చెన్న కుమారస్వామి ఆధ్వర్యంలో ఈనెల 27న జగిత్యాల జిల్లాలో జరిగే ఎమ్మార్పీఎస్ ధర్మయుద్ధ సభను విజయవంతం చేయడానికి సన్నాక సభను ఏర్పాటు చేశారు.ఈ సభలో వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జగిత్యాల జిల్లాలో నిర్వహించే ధర్మయుద్ధ మహాసభకు ముఖ్య అతిగా హాజరవుతారని ఈ సభను విజయవంతం చేయడానికి వెల్గటూర్ ఉమ్మడి మండల వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ నాయ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌జిఎఫ్ జిల్లాస్థాయి క్రీడ పోటీల్లో బీర్‌పూర్ విద్యార్థుల ప్రతిభ

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలోని బీర్‌పూర్ జెడ్పిహెచ్‌ఎస్‌కు చెందిన విద్యార్థులు ఇటీవల జిల్లాస్థాయిలో నిర్వహించిన ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీల్లో ప్రతిభ చాటారు.14 ఏళ్ల లోపు విభాగంలో ముక్కెర ప్రణయ్ లాంగ్ జంప్ విభాగంలో వెండి పతకం,17 ఏళ్లలోపు విభాగంలో పరుగు పందెంలో శ్యామల లక్ష్మణ్,నితిన్ కుమార్ లాంగ్ జంప్ విభాగంలో ప్రతిభ చాటి కాంస్య పతకం గెలుచుకొని జిల్లాస్థాయిలో ఎంపిక అయ్యారని ప్రధానోపాధ్యాయులు సంగనబట్ల నరసింహామూర్తి పిఈటి మంజుల తెలిపారు.ఆట పోటీల్లో





ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంఈవో నాగ భూష ణం,ప్రధానోపాధ్యాయులు పిఈటిలు అభినందించారు.

హుజూరాబాద్ వార్త

## ఆయిల్ ఫామ్ సాగు పై రైతులకు అవగహన సదస్సు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని రైతులకు అవగాహన సదస్సు జరిగింది. దీనికి జిల్లా ఉద్యానవన అధికారి కమలాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రైతులకు పంట సాగు విధానం కలిగే లాభాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో లోహియా కంపెనీ ముఖ్య కార్యనిర్వహణాధికారి సిద్ధాంత్, కంపెనీ మేనేజర్ భరత్, మండల అధికారి బి. మంజువాని, వ్యవసాయధికారి గణేష్, విస్తరణాధికారులు సంగీత, గౌతమి తో పాటు రైతులు పాల్గొన్నారు.

## సమీక్ష సమావేశం నిర్వహించిన డిపిఓ బుచ్చయ్య

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో మంగళవారం జిల్లా పంచాయతీ అధికారి బుచ్చయ్య మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్స్, వివిధ గ్రామాల కారోబార్ లు, మంచినీటి సహాయకులు అందరితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఓ బుచ్చయ్య మాట్లాడుతూ... వివిధ గ్రామపంచాయతీ కార్యదర్శులకు గ్రామాల స్పెషల్ అధికారులు నిర్లక్ష్యం వహించకుండా ప్రతిరోజు ఇంటింటికి ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరణ చేయుట గురించి, గ్రామంలోని సెగ్రిగేషన్ షెడ్ యూజింగ్, కంపోస్ట్ తయారీ, గ్రామంలో ప్లాస్టిక్ కలెక్షన్ చేయుట, గ్రామంలో ఇంటి పన్ను కలెక్షన్, ట్రేడ్ లైసెన్స్, ఇంటి నిర్మాణ అనుమతుల పై, మంచినీటి ట్యాంకులు శుభ్రపరచడం, గ్రామీణ మంచినీటి సరఫరా పై సమీక్ష సమావేశం నిర్వహించి సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో జి. తిరుపతి, ఎంపివో ఎండి. షాబీర్, పిఆర్ఏఈ జగదీష్, మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా ఏఈ లు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలో మంగళవారం గ్రామ శివారులో వాహనాలు తనిఖీ చేస్తుం డగా మూడు ఇసుక ట్రాక్టర్లు రాగా ఆ ఇసుక ట్రాక్టర్ల పర్మిషన్ల కార్బన్ పేపర్ రసీదు తేదిని మార్చి ఇసుక తరలి స్తున్న వెంకట్రావుపల్లికి చెందిన రెండు ట్రాక్టర్లు, మానవాడకు చెందిన ఒక ఇసుక ట్రాక్టర్ ను పోలీసులు గుర్తి ంచారు. ఆ ఇసుక ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించి ఓనర్, డ్రైవర్ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్ తెలిపారు.


GOVERNMENT OF TELANGANA
REVENUE DEPARTMENT
Sand Transit Pass Tractors
For Local Use (Private Persons)

# పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేసే దిశగా చర్యలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- పూర్వ ప్రాథమిక విద్యపై సంబంధిత అధికారులతో సమీక్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలలో అందించే పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేసే దిశగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పూర్వ ప్రాథమిక విద్యపై అజీమ్ ప్రేమ్ జీ సంస్థ ప్రతినిధులు, రాష్ట్ర స్థాయి బృంద సభ్యులు, సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. పూర్వ ప్రాథమిక విద్యను అంగన్‌వాడీ కేంద్రాల్లో బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలను అజీమ్ ప్రేమ్ జీ సంస్థ సభ్యులు శ్రీనివాస రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ మాసం నుంచి అక్టోబర్ వరకు సంగారెడ్డి జిల్లాలో అజీమ్ ప్రేమ్ జీ సంస్థ సహకారంతో అంగన్‌వాడీ కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్య పకడ్బందీగా అమలు చేయడం జరిగిందని, ప్రస్తుతం అదే స్థాయిలో మన జిల్లాలో అమలు చేసేందుకు అజీమ్ ప్రేమ్ జీ సంస్థ సహకారం అందించడానికి ముందుకు వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలలో 3 నుంచి 6 వయస్సు గల పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య సిలబస్ బోధించేందుకు వీలుగా తీసుకోవాల్సిన చర్యలు, పాటించాల్సిన బోధన పద్ధతులు, తదితర అంశాలపై అజీమ్ ప్రేమ్ జీ సంస్థ ఆధ్వర్యంలో 28 సూపర్ వైజర్లకు, 28 యాక్టివ్ టీచర్లకు వచ్చే నెల ప్రత్యేక శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రతినిధులు రాహుల్, అజీమ్ ప్రేమ్ జీ సంస్థ సభ్యులు శ్రీనివాస రావు, జిల్లా సంక్షేమాధికారి వేణుగోపాల్ రావు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## ప్రమాద రహిత బొగ్గు ప్రాజెక్ట్‌గా నిలిచిన ఓసిపి I

**- అవార్డు అందుకున్న ఓసిపి I పిఓ**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ప్రమాద రహిత బొగ్గు ప్రాజెక్ట్‌గా ఓసిపి 1 నిలిచింది. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ప్రతి ఏటా అందిస్తున్న ఫైవ్ స్టార్ అత్యుత్తమ గనుల వార్డుకు గాను సింగరేణి ఆర్జీ 3 పరిధిలోని ఓసిపి 1 (ఎక్స్‌టెన్షన్ ఫేజ్ 2) గని, ఇల్లందు జవహార్ ఖని ఓసిపి ఎంపికైంది. న్యూఢిల్లీలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, సతీష్ చంద్ర దూబే చేతుల మీదుగా సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్‌తో కలిసి ఓసిపి 1 పిఓ రాధాకృష్ణ అవార్డును అందుకున్నారు. కాగా, సింగరేణి సంస్థకు చెందిన రెండు గనులు రక్షణలో ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డు అందుకోవడం పట్ల ఐఎన్‌టియుసి కేంద్ర కమిటీ సభ్యుడు గడ్డం తిరుపతి యాదవ్, గునిగంటి వెంకటస్వామి, కొలిపాక సారయ్య, ప్రభాకర్ రెడ్డి,



తోకల ప్రవీణ్ రెడ్డి, రాచర్ల వినయ్, ఎండి.ఆరిఫ్, తిరుమలేష్, రంగు దిలీప్, రఘు, జహీర్, రాజన్న, సతీష్, కనకయ్య, శ్రీనివాస్‌లు హర్షం వ్యక్తం చేశారు.

## అమ్మవారి దేవాలయంలో బోర్ ఏర్పాటు

**- రజకుల సౌకర్యార్థం దోబీ ఘాట్ నీటి వసతికి బోర్ ఏర్పాటు చేయించిన ఎమ్మెల్యే**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ 9వ డివిజన్ జనగామ గ్రామంలోని శ్రీ కామాక్షి అమ్మవారి దేవాలయంలో నీటి వసతి లేక భక్తులకు ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని, అదేవిధంగా జనగామ గ్రామానికి సంబంధించిన రజకుల ప్రయోజనార్థం ధోబీఘాట్‌లో నీటి వసతి లేక నిరుపయోగంగా మారకూడదన్న సదుద్దేశ్యంతో స్థానిక నాయకుల అభిప్రాయం మేరకు ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సింగరేణి సౌజన్యంతో బోర్ వేయించారు. అమ్మవారి ఆలయంలో భక్తుల ప్రయోజనార్థం బోర్ అవసరం ఉన్నదని తెలియజేసిన వెంటనే స్పందించి సింగరేణి సహకారంతో బోర్ వేయించిన ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ తరుపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, అదేవిధంగా రజక సంఘం నాయకుల విజ్ఞప్తితో నిరుపయోగంగా మారిన దోభిఘాట్‌కు సంబంధించి రజకుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని బోర్ వేయించి దోభీఘాట్‌ను ఉపయోగంలోకి తీసుకు వచ్చినందుకు ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్, సింగరేణి ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సున్నాల అశోక్,



చిప్పకుర్తి మహేష్, కంది మురళీ, వీరబోయిన ప్రశాంత్, బద్రి వెంకటేష్, సంజీవ్, నాగరాజు, రాజేందర్, రాజేష్, సత్యం, శ్రీనివాస్, కుమార స్వామి, సింగరేణి సూపర్ వైజర్ రవి, సుంకరి హరీష్, పొట్ట శరత్ తదితరులున్నారు.

## ట్రినిటిలో ఎన్‌సిసి సబ్ యూనిట్ స్థాపన

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లిలోన ట్రినిటి డిగ్రీ, పీజీ కాలేజీలో ఎన్‌సిసి సబ్ యూనిట్ స్థాపించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్నల్ డేనియల్ లోట్జ్, కమాండింగ్ ఆఫీసర్ 9(టి) బిఎన్ ఎన్‌సిసి కరీంనగర్, సుబేదార్ మేజర్ సాగర్ సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరిని కళాశాల వ్యవస్థాపకులు, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆహ్వానించి, జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాల వ్యవస్థాపకులు, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోని యువత క్రమశిక్షణ గల పౌరులుగా అభివృద్ధి చెందడంలో ఎన్‌సిసి నేషనల్ క్యాడెట్ కార్ప్స్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని అన్నారు. ఆసక్తి గల విద్యార్థులను ఎంపిక చేసి క్యాడెట్‌గా తీసుకుంటారని కమాండింగ్ ఆఫీసర్ 9(టి) బిఎన్ ఎన్‌సిసి కరీంనగర్ కల్నల్ డేనియల్ లోట్జ్ తెలిపారు. ఈ క్యాడెట్స్‌లకు చిన్న ఆయుధాలు, డ్రిల్‌లో ప్రాథమిక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, శిక్షణా అనంతరం క్రియాశీల సైనిక సేవకు ఎంపిక కావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి, హెచ్ఎం నారాయణ రావు, మమత, ప్రియదర్శిని, కమలాకర్ తదితరులున్నారు.




## సిపిఎం జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయండి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎ.ముత్యం రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

నవంబర్ 23, 24 తేదీల్లో ఎన్టీపీసీ జ్యోతి నగర్‌లో జరుగనున్న సిపిఎం జిల్లా 3వ మహా సభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రవెల్లి ముత్యం రావు పిలుపునిచ్చారు.



సిపిఎం పెద్దపల్లి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా 3వ మహాసభల కరపత్రాలను మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాసభల్లో రాష్ట్ర, జిల్లా నాయకులతోపాటు జిల్లా నలుమూలల నుంచి వివిధ ప్రజా పోరాటాలకు నాయకత్వం వహిస్తున్న ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. మొదటి రోజు వేలాది మందితో ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా సిపిఎం పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేసేందుకు ఆర్థిక, హార్దిక సహాయ, సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీపల్లి రవీందర్, కల్లెపల్లి అశోక్, జిల్లాల ప్రశాంత్, మొదుంపల్లి శ్రావణ్, ఆర్ల సందీప్, వినయ్ తదితరులున్నారు.


# పెద్దపల్లి వార్త



**పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ**

## మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మినుపాల ప్రకాష్ రావు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మినుపాల ప్రకాష్ రావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయ రమణా రావు విజయానికి చేసిన కృషికి, పార్టీకి చేసిన సేవలను గుర్తించి సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అవకాశం దక్కింది. తనను మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎంపిక చేసిన ఎమ్మెల్యే విజయ రమణా రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సహకరించిన సిఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వర రావు, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, రామగుండం ఎమ్మెల్యే, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు, మండలంలోని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, రైతు సోదరులకు, మహిళా సోదరీమణులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు ముస్కుల సునీల్ రెడ్డి డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులను చెల్లిస్తూ, ఐదు డిఎలను విడుదల చేసి పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలనే డిమాండ్‌తో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఉద్యమ కార్యాచరణలో భాగంగా పాఠశాల స్థాయిలో జిల్లాలోని వివిధ మండలాల ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ లోకానికి ఇచ్చిన హామీలను, ముఖ్యంగా ఎన్నికల్లో సమర్పించి సంవత్సరాలు గడుస్తున్న పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, ఐదు డిఎ బకాయిలను వెంటనే మంజూరు చేయాలని, ఇప్పటికే అమలు చేయాల్సిన పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలని కోరారు.

## డాక్టర్ క్యాస శ్రీనివాస్‌కు సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం ఐఎంఎ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ క్యాస శ్రీనివాస్‌ను మన జిమ్ ఫ్రెండ్స్ తరుపున అభినందిస్తూ శాలువా కప్పి మంగళవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి పెద్దెల్లి ప్రకాష్, సీనియర్ పాత్రికేయులు మల్లిక్, ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి శ్యాం సుందర్, జిమ్ సీనియర్ సభ్యులు మూల రమేష్ రెడ్డి, మన జిమ్ ఫ్రెండ్స్ సభ్యులున్నారు.



# రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం





## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**కట్టంగూర్,అక్టోబర్ 22 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పరడ, నారగూడెం, ఈదులూరు, మును కుంట్ల, కలిమెర, ముత్యాలమ్మగూడెం, దుగినవెల్లి,ఎరసానిగూడెం, బొల్లే పల్లిలో ఐకెపి, పిఎసిఎస్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే వీరేశం ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాలలోనే ధాన్యం అమ్మి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని సూచించారు. అదేవిధంగా సన్నధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తుంది అని తెలియజేశారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందిలేకుండా చూడాలని ఆయా కేంద్రాల నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, డిపిఎం మార్కెటింగ్ అరుణ్‌కుమార్, మాజీ జడ్పీటిసి మాద యాదగిరి, మాజీ జడ్పీటిసి,పిసిసి డెలిగేట్ సుంకరబోయిన నర్సింహ, జిల్లా కాంగ్రెస్ నాయకులు బచ్చుపల్లి గంగాధర్‌రావు,మాజీఎంపిపిలు రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్,కొండ లింగస్వామిగౌడ్,ఎపిఎం కస్పరాజు సైదులు,సిసిలు కాడింగు శంకర్,వెంకన్న,మాజీ సర్పంచులు ఐతగోని నారాయణ,గడుసు సుధీర్‌రెడ్డి, బూరుగు శ్రీను,మాజీ ఎంపిటిసిలు వల్లపు శ్రీనివాస్‌రెడ్డి,పెద్ది యాదగిరి,మిట్టపల్లి శివ,మాద లింగస్వామి,చెరుకు సైదులు,పొలిశెట్టి వెంకటేశ్వర్లు,సుంకరబోయిన వెంకన్న, రెడ్డిపల్లి వీరస్వామి,ఐతగోని సైదులు,పిన్నపురెడ్డి మధురెడ్డి, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రేపు సూర్యాపేట గవర్నర్ రాక





## వివిధ శాఖల అధికారులు సమాచారంతో సిద్దంగా ఉండాలి
## కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**ప్రభాతవార్త, సూర్యాపేట :** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పర్యటనకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ తెలిపారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 24వ తారీఖున ఉదయం 10 గంటలకు రాష్ట్ర గవర్నర్ పర్యటన ఉన్నందున అధికారులు తమ శాఖలకు సంబంధించిన పూర్తి వివరాలను సిద్దం చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల వివరాలను పిపిటి ద్వారా గవర్నర్కు వివరించాలని కలెక్టర్ తెలిపారు. గవర్నర్ తిలకించుటకు ఐదు స్టాళ్లను ఏర్పాటు చేసి సిద్దంగా ఉంచాలన్నారు ఉదయం 10.30 గంటల నుండి 11.30 గంటల వరకు జిల్లా అధికారులతో పరిచయ కార్యక్రమం ఉంటుందని ఆ తరువాత శాఖల వారీగా తమ లక్ష్యాలను గవర్నర్కు వివరించాల్సి ఉంటుందని అందరి అధికారులు సిద్దంగా ఉండాలని తెలిపారు జిల్లాకు చెందిన వివిధ కళాకారుడు కవులతో పరిచయ కార్యక్రమం ఉంటుందని దానికి తగ్గ ఏర్పాట్లు చేయాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ వి అప్పారావు డిఇఓ అశోక్ భీమన్న చో కోటాచలం సివిల్ సప్లై అధికారి డి రాజేశ్వర్ కలెక్టరేటవో సుదర్శన్ రెడ్డి డిపిఓ నారాయణరెడ్డి అసిస్టెంట్ కమిషనర్ లేబర్ జి నారాయణస్వామి డిడబ్ల్యువో కె నరసింహారావు ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ లత డిజిడివో శంకర్ ఈ పంచాయితీ రాజ్ కే మాధవి మిషన్ భగీరథ అధికారులు శ్రీనివాస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం


*తుంగతుర్తి 22 ప్రభాతవార్త*

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను విద్యార్థులు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. మంగళవారం గానుగుబండ ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను గ్రామస్తులు ఉపాధ్యాయులు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం ప్రదానోపాధ్యాయురాలు లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సహజమేనని అన్నారు. ఉపాధ్యాయులు ఎక్కడ పనిచేసిన మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు శ్యాంసుందర్, ఫిరోజ్‌లను విద్యార్థులు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి, మల్లేష్, అంగన్‌వాడీ టీచర్ శోభ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## సాగర్‌లో కొనసాగుతున్న నీటి విడుదల

### నాలుగు క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల



**నాగార్జునసాగర్ 22 ప్రభాతవార్త** బహుళార్ధ ప్రాజెక్టుగా పేరుగాంచిన నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు మంగళవారం నాడు వరద నీరు వచ్చి చేరుతుండడంతో నాలుగు క్రస్ట్ గేట్లను ఐదు అడుగుల మేరకు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నట్లు సాగర్ డ్యాం అధికారులు తెలిపారు. ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నాలుగు గేట్లను ఐదు అడుగుల మేరకు ఎత్తి 31 వేల 836 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు గాను ప్రస్తుతం 588.70 అడుగులుగా ఉంది. ఇది 312.0450 టిఎంసిలు కాగా ప్రస్తుతం 308.1702 టిఎంసిలు నమోదైంది. కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తిని చేస్తున్నారు. ప్రస్తుతం సాగర్ ప్రాజెక్టుకు 80,362 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా అంతే మొత్తంలో ఔట్ ఫ్లోగా 80,362 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని ప్రాజెక్టు అధికారులు పేర్కొన్నారు.

# చొప్పదండి వార్త



## రైతులకు పంటల సాగుపై అవగాహన

*చొప్పదండి ప్రభాతవార్త:*



చొప్పదండి పట్టణంలోని రైతు వేదికలో రైతులకు పంటల సాగుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా పలువురు శాస్త్రవేత్తలు మాట్లాడుతూ చీడ పీడల నివారణ పంట సాగు మెళుకువలు అయిల్ ఫామ్ సాగు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి వంశీకృష్ణ, ఎఇఒలు రమ్యజ్యోత్స్న, తాళ్లపల్లి సాయిప్రసన్న, రాజశేఖర్, సంపత్, ఉద్యానావన అధికారి రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పట్టణశాఖ అధ్యక్షునిగా నిజానపురం చందు

*చొప్పదండి ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీ పట్టణశాఖ అధ్యక్షునిగా చొప్పదండి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిజానపురం చందు నియామకం అయ్యారు. ఈ మేరకు చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్‌ప్రభుత్వం చెపడు తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజా చైతన్యం తీసుకురావాలని సూచించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెపడుతున్న సంక్షేమ పథకాలుఅర్హులైన వారందరికి అందేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకం అయిన నిజానపురం చందు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం ఎమ్మెల్యే ఆదేశానుసారం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. పార్టీని బలోపేతం చేసి సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూస్తానని పేర్కొన్నారు. పార్టీని ఏకతాటిపై నడిపి రానున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని అన్నారు. ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు పలువురు కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం,ఉత్సాహం

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త*

క్రీడలు ఉత్సాహం, మానసిక ఉత్తేజానికి స్నేహభావానికి ఉపకరిస్తాయని ఎంజియు ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. మంగళవారం ఎంజియు అంతర్ విశ్వవిద్యాలయానికి అంతర్ విశ్వ ఇద్యాలయాల తైక్వాండో పోటీల్లో ప్రాతినిధ్యం వహించే క్రీడాకారులను ఆయన అభినందించి మంచి ప్రదర్శన ఇవ్వాలని అన్నారు. విశ్వవిద్యా లయంలో అధునాతన క్రీడా ప్రాంగణాన్ని ఉపయోగించుకుని విద్యార్థులు శారీరిక మానసిక ఆరోగ్యంతో మంచి పౌరులుగా మలుచుకోవాలని సూచించారు. వివిధ కేటగిరీల్లో ఎంపికైన పురుషులు నవంబర్ 6 నుండి 9 వరకు,మహిళా క్రీడాకారులు నవంబర్ 12 నుండి 15 వరకు అమృత్‌సర్‌లోని శ్రీ గురునానక్ దేవి విశ్వవిద్యాలయం వేదికగా జరుగనున్న పోటీల్లో ఎంజియుకు ప్రాతినిధ్యం వహిస్తారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, స్పోర్ట్స్ సెక్రటరి డా॥హరీష్ కుమార్, డా॥మురళి, డా॥శ్రీనివాస్ రెడ్డి, రెడ్యానాయక్ తదితర అధ్యాపకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# రాజకీయ జోక్యంతోనే సింగరేణిలో అవినీతి

**నాలుగేండ్లుగా జరగని స్ట్రక్చర్ మీటింగ్‌లు**
**పరిష్కారంకు నోచుకోని కార్మిక సమస్యలు**
**ఈనెల 24న దీపావళి బోనస్ చెల్లింపు**

*భూపాలపల్లి, అక్టోబర్22, ప్రభాతవార్త*

రాజకీయ జోక్యంతోనే సింగరేణిలో అవినీతి పెరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవన్‌లో బ్రాంచీ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగినందున గత నాలుగు సంవత్సరాలుగా స్ట్రక్చర్ మీటింగ్‌లు జరగనందున అనేక కార్మిక సమస్యలు పరిష్కారంకు నోచుకోవటం లేదన్నారు. కార్మికుల డిపెండెంట్ వయస్సు 35 నుండి 40 సంవత్సరాల వరకు పెంచటం జరిగిందని,



ఇప్పటి వరకు ఎటువంటి సర్క్యూలర్ జారీ చేయలేదన్నారు. 35 సంవత్సరాల వయస్సు కలిగిన పెండింగ్ ధరఖాస్తులు 400 ఉన్నాయని, మారుపేరుకు సంబంధించిన సమస్యల విషయంలో స్ట్రక్చర్ మీటింగ్‌లో చర్చించటం జరుగుతుందని అన్నారు. 2021 నుండి స్ట్రక్చర్ మీటింగ్‌లు జరగలేదని, క్యాడర్ స్కీం పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తున్నామని, మైనింగ్ స్టాఫ్ కార్మికులకు డిపెండెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. సింగరేణిలో అవినీతి అధికారుల మూలంగా రాజకీయ జోక్యం పెరగటం వలన సింగరేణి మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు కార్మిక సంఘాలు అవినీతిని నిర్మూలించాల్సిన భాధ్యత ఉందని అన్నారు. యాజమాన్యం వైఫల్యం వలన సింగరేణి మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని దుయ్యబట్టారు. కార్మికుల సొంతింటి కలను నెరవేర్చటం కోసం ప్రయత్నం సాగుతుందని అన్నారు. ఈనెల 24న సింగరేణి కార్మికులకు దీపావళి భోనస్ వారి ఖాతాల్లో వేయటం జరుగుతుందని వెల్లడించారు. ఈ సమావేశంలో బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్, బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రాంచందర్, ఆసిఫ్‌పాష తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వర్గం చైతన్యంతో పోరాడి సింగరేణిని కాపాడుకోవాలి

*భూపాలపల్లి, అక్టోబర్22, ప్రభాతవార్త*



సింగరేణిలో కార్మిక వర్గం చైతన్యంతో పోరాడి సింగరేణి సంస్థను కాపాడుకోవాలని ఏఐసిటియు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ చంద్రగిరి శంకర్ అన్నారు. భూపాలపల్లి పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయటంలో పాలకులు, ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యారని ఆరోపించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలను చేపడతామని అన్నారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు కార్మికుల సమస్యలను పట్టించుకోవటంలో పూర్తిగా విఫలం చెందాయని దుయ్యబట్టారు. ప్రతికూల పరిస్థితులలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించటం లేదని, ప్రధానంగా ఆదాయపు పన్ను నుంచి ఇప్పటివరకు మినహాయింపు ఇవ్వటం లేదని అన్నారు. సీనియారిటి ప్రకారం క్వార్టర్స్ కేటాయింపు, 250 గజాల ఇంటి స్థలం వంటి డిమాండ్లను పరిష్కరించటం లేదని ఆరోపించారు. పనిస్థలాల వద్ద కార్మికులకు రక్షణ నిభందనల ప్రకారం పనిముట్లు అందజేయటం లేదని అన్నారు. శాశ్వత కార్మికులకు సమానంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించటం లేదని విమర్శించారు.

## క్యాంటీన్ సేవలను మెరుగు పరచాలి

*భూపాలపల్లి, అక్టోబర్22, ప్రభాతవార్త*

సింగరేణి కార్మికులకు క్యాంటీన్ సేవలను మెరుగు పరచాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి కంపేటి రాజయ్య డిమాండ్ చేశారు. మంగళవారం భూపాలపల్లి ఏరియాలోని ఓసీపీ వద్ద అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా గనులు, డిపార్ట్‌మెంట్, ఓసీలలో పనిచేస్తున్న కార్మికులకు క్యాంటీన్‌లలో మెరుగైన అల్పాహారంతో పాటు టీ సదుపాయం కల్పించాలని కోరారు. ఇతర ప్రాంతాల నుండి వచ్చి విధులకు హాజరయ్యే కార్మికుల సౌకర్యం కోసం గనుల వద్ద రిఫ్రెష్‌మెంట్ హాల్‌లను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దీకొండ ప్రసాద్, సిహెచ్ రాజేందర్, ఎం రామారావు, సిహెచ్ సమ్మయ్య, ఎండి జాహిద్, సిహెచ్ నరేష్, బి సంపత్, ఎండి సోహిల్, శ్రీధర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నేరాల నియంత్రణ కోసం సీసీటీవీ కెమెరాల ఏర్పాటు

**-డి.ఎస్.పి సంపత్ రావు**
**-మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సీసీటీవీలు ప్రారంభం**
**-సీసీటీవీల ఏర్పాటు కోసం ప్రజలు ముందుకు రావాలని పిలుపు**

*చిట్యాల, అక్టోబర్ 22, ప్రభాతవార్త*



నేరాల నియంత్రణ కోసం సీసీటీవీలు ఎంతగానో ఉపయోగ పడతాయని భూపాలపల్లి డిఎస్‌పి సంపత్ రావు అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో రూ. 2.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 23 సీసీటీవీలను మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో డిఎస్‌పి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం సీఐ మల్లేష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిధిగా డిఎస్పి హాజరై మాట్లాడారు. ఒక సీసీ కెమెరా వందమంది పోలీస్ సిబ్బందితో సమానమని తెలిపారు. సీసీ పుటేజీల ఆధారంగా నేరస్తులను నేరుగా గుర్తించే అవకాశం ఉన్నదని పేర్కొన్నారు. నేరుస్తులను, వివిధ రకాలైన అక్రమ వ్యాపారస్తులను, బ్లాక్ దందాలను సీసీ కెమెరాల ఆధారంగా గుర్తించి, నేరాలను అదుపు చేయగలిగే సామర్థ్యం కేవలం సీసీ కెమెరాల ద్వారానే సాధ్యమని స్పష్టం చేశారు. నేరాల నియంత్రణ కోసం ప్రజలు, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. యువత ప్రధానంగా మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. అసాంఘీక కార్యకలాపాలకు దూరంగా ఒటూ సన్మార్గంలో పయనించారు. తెలిపారు. అపరిచిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. సమావేశంలో ఎస్సైలు శ్రావణ్ కుమార్, షా ఖాన్, ప్రొబిజినరీ ఎస్సైలుఏ శేఖర్, మహేష్, ఏఎస్ఐ సమ్మిరెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన వ్యాపారస్తులను డీఎస్పీ సంపత్ రావు, సీఐ మల్లేష్, ఎస్సై శ్రావణ్ కుమారులు శాలువాతో సన్మానించారు.

## స్వంత వైద్యంతో ప్రాణాలు కోల్పోయిన అంజలి

*భూపాలపల్లి, అక్టోబర్22, ప్రభాతవార్త*

నర్సింగ్ వృత్తిలో పనిచేస్తున్న అంజలి తనకు వచ్చిన జ్వరంను తగ్గించుకోవటం కోసం స్వయంగా వైద్యంను చేసుకున్న కారణంతో మృత్యువాత పడింది. భూపాలపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని జవహర్‌నగర్ కాలనీలోని దుర్గం తిరుపతి కూతురు అంజలి నర్సింగ్ ట్రెనింగ్‌లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రిలో శిక్షణ పొందుతున్నది. కాగా రెండు రోజుల క్రితం అంజలికి జ్వరం రాగా పట్టణంలోని మెడికల్ షాపుకు వెళ్లి టాబెట్స్, గ్లూకోజ్ బాటిల్ వంటి మందులను కొనుగోలు చేసింది. ఇంట్లో స్వయంగా ట్రీట్‌మెంట్ చేసుకోగా సోమవారం సాయంత్రం నోటిమాట రాకపోవటంతో కుటుంబ సభ్యులు వంద పడకల ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజిఎంకు తరలించగా చికిత్స పొందుతుండగా మరణించింది. కాగా అంజలి కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు భూపాలపల్లి సీఐ నరేష్‌కుమార్ తెలిపారు.

## ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దు

*మంగపేట అక్టోబర్22, ప్రభాతవార్త*

గ్రామాల్లోని పిల్లలపై వారి తల్లి,దండ్రులు ఓకన్నేసి ఉంచాలని మత్తు పధార్థాలకు బానిసలవుతున్నారని, కమలాపురంలో దొంగతనాలు, డేంజర్ రైడింగ్, మత్తు పధార్థాలు సేవించి గొడవలు పెట్టుకోవడం, నేర చరిత్ర ఎక్కువగా ఉన్న వారు ఉన్నారని గ్రామంలో నేరాలు నియంత్రణకు వ్యాపారులంతా సహకరించాలని మంగపేట ఎస్ఐ టీవీఆర్ సూరి కోరారు. మంగళవారం కమలాపురంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో వర్తక సంఘం వారితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కమలాపురంలో గతంలో బిల్ట్ ఫ్యాక్టరీ ఉండటంతో దేశంలోని ఇతర ప్రాంతాల్లో ఉన్న వారు బతుకు దెరువుకు వచ్చి ఇక్కడే ఉంటున్నారు. గ్రామంలో అవినీతి కార్యక్రమాలు ఎక్కువగా నమోదవుతున్నాయని, వాటిని అదుపు చేయడానికి గ్రామస్తులు, వ్యాపారులు సహకరించాలని ఎస్ఐ కోరారు. నిత్యం గ్రామంలో 18సంవత్సరాల లోపు పిల్లలకు మధ్యం విక్రయించ వద్దని, బెల్ట్ షాపుల వద్ద గొడవలు అయితే చర్యలు తీసుకుంటామని అదే విధంగా షాపుల వద్ద ప్రతీ ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నేరాల నియంత్రణకు ప్రతీ గ్రామంలో పోలీసులతో నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. కమలాపురంలో గంజాయి, గుట్కాలు, మద్యం సేవిస్తూ వారి జీవితాలను పాడు చేసుకుంటున్నారని పిల్లల తల్లిదండ్రులు వారిని గమనిస్తూ ఉండాలని, అదే విధంగా గ్రామాల్లోకి కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. మైనర్లకు బైక్‌లు ఇస్తే పిల్లలపై, వారి తండ్రిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు. రాత్రి 9గంటల వరకు అన్ని షాపులు మూసి వేయాలని, బెల్ట్ షాపులు, హోటళ్ళు తెరిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రాత్రి వేళల్లో పిల్లలు ఫోన్లు చూసుకుంటూ కనిపిస్తే ఇబ్బందులు పడతారని ఆయన హెచ్చరించారు. నేర చరిత్ర ఉన్న వారిని స్టేషన్‌కు పిలిపించి మాట్లాడతామన్నారు. ఈసమావేశంలో వర్తక సంఘం అధ్యక్షులు వేమా సురేష్, గౌరవ సలహాదారులు, వ్యాపారులు మాడిశెట్టి రాజమౌళి, వడ్లకొండ వీరయ్య, తలారి ధర్మారావు, గోస్కుల చంద్రమౌళి, మాడిశెట్టి క్రిష్ణమూర్తి, కోరుకొప్పుల శంకర్, నేరెళ్ళ సత్యం, అక్కపెళ్ళి నరేష్, ప్రసాద్, కాపర్తి శ్రీనివాస్, ఏటిఎం రాజు, రఘు, నర్రా రామస్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో పోస్టల్ ఉద్యోగికి గాయాలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం సబ్ పోస్టు ఆఫీసు పరిధిలోని పెద్ద కమలాపురం ఏబీపీఎంగా పనిచేస్తున్న బండ్ల చలపతి అనే పోస్టల్ ఉద్యోగి మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలు అయ్యాడు. పోస్టల్ ఉద్యోగి బండ్ల చలపతి ద్విచక్రవాహనంపై పెద్దనల్లబెల్లి గ్రామం వెళ్ళి లక్ష్మీనగరం వస్తుండగా ... ద్విచక్రవాహనం అదుపు తప్పి కింద పడ్డాడు. దీంతో అతని తలకు, చేతికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రుడు చలపతిని దుమ్ముగూడెం పీహెచ్‌సీకు తరలించారు. అక్కడ ప్రాథమిక వైద్య చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం 108 భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేప పిల్లల పంపిణీ

*కాటారం, అక్టోబర్ 22, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో కాటారం మండలానికి సంబంధించిన 6మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలైన గంగపురి, విలాసాగర్, కొత్తపల్లి, ధన్వాడ, రేగులగూడెం, ఇబ్రహీంపల్లి సంఘాలకు 5లక్షల 40వేల ఉచిత చేప పిల్లలను మంగళవారం పంపిణీ చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్ తెలిపారు. కార్యక్రమంలో కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు, కాటారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు, జిల్లా డైరెక్టర్ రాజబాబు, కొండంపేట సహకార సంఘం అధ్యక్షులు, జిల్లా డైరెక్టర్ శ్రీనివాస్, మత్స్యశాఖ ఫీల్డ్ ఆఫీసర్ రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ కవిత, వేణు, డాటా ఎంట్రీ ఆపరేటర్ ప్రశాంత్‌తో పాటు మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న బమ్మెర యువత

*పాలకుర్తి, అక్టోబరు 22 ప్రభాతవార్త :*

మండలంలోని బొమ్మెర గ్రామంలో వంగాల శివ అనే యువకుడు గత పదిరోజుల క్రితం అనారోగ్యానికి గురై మరణించాడు. యుక్త వయసులో ఉన్న కుమారుడి మరణంతో కడుపేదరికంలో ఉన్న వారిని ఆదుకోవాలనే సంకల్పంతో శివ స్నేహితులు క్రికెట్ టీం అంతా కూడా ఏకమై రూ.12వేలు ఆర్థికసాయంతోపాటు 50కేజీల బియ్యంను మృతుడి కుటుంబానికి అందచేశారు. మారం రవికుమార్, రాపాక శ్రీకాంత్, పెంతల అనిల్‌కుమార్, మేడిద ప్రశాంత్ అశోక్, , సోమేష్ పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లను ఎబిసిడిలుగా వర్గీకరించాలి

మంథని - ప్రభాతవార్త



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లను ఎబిసిడిఈలుగా వర్గీకరించాలని బిసి ఫెడరేషన్ కులాల సమితి నియోజకవర్గం కన్వీనర్ కావేటి సమ్మయ్య, బిసిసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ మంగళవారం తాహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. బిసి ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు 33 జిల్లాల కలెక్టర్లకు 119 నియోజ కవర్గముల తాహసీల్దార్లకు వినతి పత్రాలు అందజేసే కార్యక్రమంలో భాగంగా తాహసీల్దార్‌కు వినతి పత్రం అందించటం జరిగిందని వారు తెలిపారు. రాష్ట్రంలో జివో 18 ద్వార సమగ్ర కులగణన చేపట్టుతున్నందున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు, బిసి మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌లకు వారు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా బిసి కులాలకు స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లు ఎ బి సి డి ఈలుగా వర్గీకరణ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని 130 బిసి కులాలకు గాను 120 బిసి కులాలు నిరాదరణకు గురైయ్యాయని మౌన కులాల గోషకు కుల గణన చేసి వర్గీకరించి స్థానిక సంస్థల్లో చిన్న కులాలకు ప్రాతినిత్యం కల్పించేవిధంగా ఉప వర్గీకరణ చేసి రాజకీయ సామాజిక న్యాయం చేయాలని వారు కోరారు.

# కెవిపిఎస్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం

మంథని - ప్రభాతవార్త

కెవిపిఎస్ ఆశయాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందుకు తీసుకెలుతామని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మోదుంపల్లి శ్రావణ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన మంథని లింగన్న చేరగా ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కెవిపిఎస్‌లో వివిధ హోదాల్లో పనిచేసిన లింగన్న వ్యక్తిగత కారణాలతో ఇంతకాలం పనిచేయలేకపోయారని తిరిగి కెవిపిఎస్‌లో చేరటంతో కెవిపిఎస్ బలోపేతమైందన్నారు. లింగన్న ఆధ్వర్యంలో కెవిపిఎస్ ద్వార హక్కుల సాధనకోసం పోరాడాలన్నారు. కెవిపిఎస్‌లో చేరిన లింగన్న మాట్లాడుతూ కెవిపిఎస్ అట్టడుగు వర్గాల కోసం నిరంతరం పోరాడుతుందని రాష్ట్ర వ్యాప్తంగా అనేక సామాజిక సమస్యలపై పోరాటం చేసి కెవిపిఎస్ మన్ననలను అందుకుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏమూలన దళితులపైన దాడులు జరిగిన వెంటనే కెవిపిఎస్ స్పందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో



వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, బాపు రవి, ఐరుగురాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గీట్ల జనార్ధన్‌రెడ్డికి రెడ్డి సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళి



మంథని - ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్సీ రైతు నాయకుడు సాహితీ దురంధరుడు అపర చాణక్యుడైన గీట్ల జనార్ధన్‌రెడ్డి 16వ వర్ధంతిని మంథని రెడ్డి సేవాసంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి సేవాసంఘం నాయకులు మాట్లాడుతూ గీట్ల జనార్ధన్‌రెడ్డి మంథని ప్రాంతానికే కాకుండా గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతానికి కూడ ఎనలేని సేవలు చేశాడని అన్నారు. దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీరామారావుకు అత్యంత సన్నిహితునిగా ఉన్న విషయాన్ని వారు గుర్తు చేశారు. మంథని మండలం నాగారం గ్రామంలో జన్మించి ఉమ్మడి రాష్ట్రంలో రాజకీయ వేత్తగా పేరుగడించి ముక్కుసూటిగా మాట్లాడే వ్యక్తిగా పేరున్న గీట్ల జనార్ధన్‌రెడ్డి ఎమ్మెల్సీగా మంథని ప్రాంతానికి ఎనలేని సేవలు చేశారని ముఖ్యంగా రైతుపక్షపాతిగా పేరు సంపాదించాడని వారు అన్నారు. రెడ్డి సేవా సంఘం అధ్యక్షుడు మండల సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్‌రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు బెల్లంకొండ రవిందర్‌రెడ్డి, మాసిరెడ్డి రాజిరెడ్డి, బెల్లంకొండ ప్రకాశ్‌రెడ్డి, లంబు ప్రభాకర్‌రెడ్డి, శీలం దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధూళికట్టలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ

ఎలిగేడు, ప్రభాతవార్త :

ఆవులు, గేదెలకు గాలికుంటు వ్యాధులు రాకుండా తెలంగాణ ప్రభుత్వం



ఉచితంగా అందిస్తున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎలిగేడు పశు వైద్యాధికారి ఝాన్సీ అన్నారు. మంగళవారం ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామంలో 123 గేదెలు, ఆవులకు టీకాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సర్జన్ శంకర్, గోపాలమిత్ర సమ్మయ్యలతో పాటు రైతులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లాలో ఉపాధి పథకం వివరాలు

జగిత్యాల రూరల్, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లాలో ఉపాధి హామీ పథకం వివరాలు ఈ విధంగా



ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 165700 జాబ్‌కార్డులు ఉన్నాయి. వీటి పరిధిలో 2.97 లక్షల మంది కూలీలు ఉన్నారు. పురుషులు 133822 మంది, మహిళలు 164140 మంది, దివ్యాంగులు 3381 మంది ఉన్నారు. అయితే స్థానికంగా క్షేత్రసహాయకుల పోస్టుల ఖాళీగా ఉండడంతో సాంకేతిక సహాయకులపై అదనపు భారం పడుతోంది అని ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి. అదనపు భారం తగ్గించాలని సాంకేతిక సహాయకులు కోరారు.

# మంథని వార్త



# సురక్షితమైన త్రాగు నీరు అందించాలి

-ఎంపీడీఓ శైలజారాణి

రామగిరి-ప్రభాతవార్త



మండలంలోని అన్ని గ్రామాల్లో డయేరియా రాకుండా సురక్షితమైన త్రాగు నీటి సరఫరా జరగాలని, అందుకు తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి ఎంపీడీఓ శైలజారాణి పంచాయతీ కార్యదర్శులకు వివరించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీఓ సమావేశం నిర్వహించారు. మిషన్ భగీరథ వాటర్ గ్రామ పంచాయతీ అవసరాలకు సరిపడా సప్లై కాని సందర్భాల్లో గ్రామ పంచాయతీ నీటి వనరులను వాడేటప్పుడు ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్ పరిశీలించిన పిదప ఆ నీటిని సప్లై చేయాలని తెలిపారు. ప్రతీ రోజు క్లోరినేషన్ చేయాలని, దాని రీడింగ్ ఆశ కార్యకర్తల ద్వారా చేయించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ శృతి, ఎంపీఓ ఉమేష్ మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సింగరేణి డెలిగేట్స్ ట్రైనింగ్ కు ఐఎన్‌టీయూసీ నాయకులు

రామగిరి-ప్రభాతవార్త



సింగరేణి లో సీక్రెట్ బ్యాలెట్ ద్వారా గెలిచి నటువంటి యూనియన్ల ఏరియా ప్రతినిధులకు, సింగరేణి సంస్థలో సేఫ్టీ, అడ్మినిస్ట్రేషన్ మరియు వివిధ అంశాలకు సంబంధించి ట్రైనింగ్ నిమిత్తం సింగరేణి యాజమాన్యం హైదరాబాద్ గచ్చిబౌలి లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా లో ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగింది. ఆర్జీ-3 ఏరియాలో గెలిచినటువంటి ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షులు కోట రవిందర్ రెడ్డిని, ఐఎన్‌టీయూసీ సెక్రెటరి జనరల్ మినిమం వేజ్ బోర్డు కమిటి ఛైర్మన్ బి.జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో పంపించడం జరుగుతుందని ఒక ప్రకటన ద్వార తెలిపారు. అలాగే ఐఎన్‌టీయూసీ గెలిచిన ఆరు ఏరియాల్లో వైస్ ప్రెసిడెంట్ లకు, యూనియన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కాంపెల్లి సమ్మయ్య, జనరల్ సెక్రెటరి త్యాగరాజన్ లను కూడా ట్రైనింగ్ కు పంపించడం జరుగుతుందన్నారు. ఈ ట్రైనింగ్ కు ఎంపిక చేసినటువంటి జనక్ ప్రసాద్, నరసింహారెడ్డి, ధర్మపురి లకు కోట రవిందర్ రెడ్డి ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.

# విద్యుత్ సరఫరాపైన సమీక్షా సమావేశం

మంథని - ప్రభాతవార్త



మంథని, గోదావరిఖని డివిజన్లలో నిరంతరం విద్యుత్ సరఫరా చేసే విధానం పైన మంగళ వారం మంథనిలో విద్యుత్‌శాఖ ఎస్ఈ సుదర్శనం సమీక్షా సమావేశం నిర్వహించారు. స్థానిక లక్ష్మీభారతి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన ఈ సమీక్షా సమావేశంలో మంథని డివిజన్‌లో ప్రస్తుతం విద్యుత్ సరఫరాలో జరుగుతున్న అంతరాయం అదేవిధంగా సబ్‌స్టేషన్ల మరమ్మత్తులు ఫీడర్‌చానల్ల నిర్వాహణ,, సేఫ్టీ పద్దతులపై మొదలైన అంశాలపైన క్షుణ్ణంగా సమీక్షించారు. ఈ సమావేశంలో డిఈలు రవి, ప్రభాకర్, ఎస్ఏవో శ్రీనివాస్, ఏవో లక్ష్మితో పాటు ఎడిఈలు, ఎఈలు విద్యుత్ సిబ్బ ంది పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం రోజున వివిధ గ్రామాలకు చెందిన 60 మంది కళ్యాణ లక్ష్మీ,షాది ముబారక్ లబ్దిదారులకు రూ.60,06,960/- విలువ గల చెక్కులను స్థానిక నాయకులతో,అధికారులతో కలిసి పంపిణీ చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3వ సారి కళ్యాణ లక్ష్మీ,షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని,అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే 6 గ్యారంటీలను దశల వారిగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఉచిత విద్యుత్,ఆరోగ్య శ్రీ 10 లక్షలు,500 రూపాయలకు గ్యాస్ ఇవ్వడం అలాగే,ఆనాడు జూలపల్లి మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు ఆనాడు ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని ధర్నా చేయడం జరిగింది. ఆనాడు ఉన్న ప్రభుత్వం జూలపల్లి మండలంలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాడుపడుతున్న వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని కొని యాడారు. ఇంటి స్థలం ఉన్న ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పారదర్శకంగా ఎంపిక చేయాలన్నారు. బిఆర్ఎస్ నాయకులు రైతు రుణమాఫీ జరగలేదని,రైతుబంధు ఇవ్వలేదని కేటీఆర్ పిలుపు ఇవ్వడంతో,ఆయన తాబేదారులు అక్కడక్కడ ధర్నాలు చేశారని అన్నారు. ధర్నాలు చేసే ముందు ఒక్కసారి ఆలోచించాలని,గత పదిసంవత్సరాలు కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రెండుసార్లు రైతు రుణమాఫీ చేస్తామని,మోసం చేసిన విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలోనే 70 శాతం పైగా రైతులకు రుణమాఫీ చేశామని తెలిపారు.గతంలో వారి ప్రభుత్వ హయంలో రైస్ మిల్లర్లతో కుమ్మక్కై క్వింటాలకు 10 నుండి 20 కిలోల వడ్ల కటింగ్ చేసిన బిఆర్ఎస్ నాయకులు ఏ ముఖం పెట్టుకొని రైతుల గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చి,మోసం చేసి,పారిపోయే పార్టీ కాదని,ఇచ్చిన మాట ప్రకారం రైతులందరికీ రుణమాఫీ చేస్తామని,రైతు భరోసాను అందిస్తామని,సన్న వడ్లకు ఈ సీజన్ నుండే 500 రూపాయలు బోనస్ చెల్లిస్తామని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పార్టీ అంటేనే అబద్దాల పార్టీ అని అన్నారు.జూలపల్లి మండల తహసీల్దార్ స్వర్ణ,ఎంపీవో అనిల్‌రెడ్డి, ధూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాలరావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గండు సంజీవ్,మాజీ జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్.ఎల్.శ్రీనివాస్**

గొల్లపల్లి,ప్రభాతవార్త :

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు విధంగా వేయించాలని ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకో వాలని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ ఎల్. మనోహర్ అన్నారు.పశువైద్య,పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నంలో నిర్వహిస్తున్న గాలికుంట వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని జిల్లా పశు వైద్య,పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎల్.మనోహన్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఉచిత గాలికుంటు నివారణ వ్యాధి టీకాలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వచ్చే నెల 14వ తేది వరకు టీకాలు వేయడం జరుగుతుందని ప్రతి ఒక్క రైతు తమ పశువులకు



ఉచిత టీకాలు వేసే ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు.రాఘవపట్నంలో 300 పశువులకు టీకాలు వేసినట్లు డా.రవీందర్ తెలిపారు.ఆయన వెంట సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

ఎలిగేడు,ప్రభాతవార్త :

కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం 25 వేల పెన్షన్ ఇస్తానన్న హామీని నిలబెట్టుకోవాలని మంగళవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనన్న,జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్యయాదవ్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ డింగి రాజు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను సమరయోధులుగా గుర్తించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి నిధులను సమకూర్చాలని కోరారు. అనంతరం ఆదివాసీ నాయకుడు కొమురం భీమ్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కవ్వంపల్లి రామ్,మద్దెల సంజీవ్,కట్ల ప్రతాప్, లచ్చయ్య, కాసుపాక రవి,బోయిన సతీష్,న్యాతరి పోచయ్య, బసంపల్లి వినోద్, అనిల్,లక్ష్మీ, అజయ్, నారాయణ,సంతోష్,స్వామిలు పాల్గొన్నారు.



## చైల్డ్ హెల్ప్ లైన్ పై అవగాహన సదస్సు

జూలపల్లి,ప్రభాతవార్త :

జూలపల్లి మండల కేంద్రంలో మంగళవారం రోజున శ్రీ మంజనాథ వివో సమావేశంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 పైన గ్రూప్ సభ్యులకు సీసీ.కె.లక్ష్మీ,చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కేస్ వర్కర్ బి.మమత చైల్డ్ హెల్ప్ లైన్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 ద్వారా బాల్య వివాహాలు,బాల కార్మికులు,బడిబాట పిల్లలు,తప్పిపోయిన పిల్లలు,పారిపోయిన పిల్లలు,లైంగిక వేధింపుల పైన బాలల హక్కుల పైన,పిల్లలపై ఆసభ్యంగా ప్రవర్తనతో తదితర విషయాలు తెలుపవచ్చని అన్నారు. ఆపదలో ఉన్నటువంటి పిల్లలు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నెంబర్‌కి కాల్ చేసి సమాచారం ఇవ్వగలరు. చైల్డ్ హెల్ప్ లైన్ నెంబరు 24 అవర్స్,టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులో ఉంటుంది.చిన్న పిల్లలతో పనులను చేయించుకోవద్దని,మొబైల్స్ కి,సోషల్ మీడియా ఆప్స్ కి దూరం ఉండాలి అని తెలపడం జరిగింది. చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్‌కి 1098 కాల్ చేసి ఏదైనా సహాయం పొందవచ్చునని చెప్పారు. ఈ సమావేశంలో గ్రూప్ అధ్యక్షురాలు,వివో లలిత,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## తాళ్ల ధర్మారం పాఠశాలకు స్మార్ట్ టివి బహుకరణ

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం,తాళ్ల ధర్మారం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు డా.గొల్లపల్లి గణేష్ విజ్ఞప్తి మేరకు ధర్మపురికి చెందిన దాతలు అందించిన 25 వేల రూపాయల ఆర్థిక సహకారంతో కొనుగోలు చేసిన స్మార్ట్ టివిని విద్యాధికారి సిరుప నాగభూషణం,కాంప్లెక్స్ ప్రధానోపాద్యాయులు భాస్కర్‌రెడ్డి చేతుల మీదుగా తాళ్ల ధర్మారం పాఠశాల ప్రధానోపాద్యాయురాలు దొనకంటి రజితకి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సిరుప నాగభూషణం,తుంగూర్ కాంప్లెక్స్ ప్రధానోపాద్యాయులు భాస్కర్‌రెడ్డి,స్టూడెంట్ అడాప్షన్ ప్రోగ్రాం కన్వీనర్ డా.గొల్లపల్లి గణేష్,పాఠశాల ప్రధానోపాద్యాయురాలు రజిత,పిఆర్‌టియు మండల అధ్యక్షులు సంగ కుమారస్వామి,పాఠశాల ఉపాద్యాయ బృందం పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్మార్ట్ టివి కొనుగోలుకు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## గంజాయి మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



గంజాయి, మత్తు పదార్థాలపై విద్యార్థులకు పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం శ్రీవాణి డిగ్రీ, పీజీ కళాశాలలో విద్యార్థులకు గంజాయి, మాదక ద్రవ్యాల నియంత్రణపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంటీ నార్కొటిక్స్ బ్యూరో ఎసిపి ఉపేందర్ హాజరై యువత మాదక ద్రవ్యాలు, గంజాయికి అలవాటై విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని, వాటికి దూరంగా ఉండాలని సూచించారు. సిఐ సుబ్బారెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకం గురించి ఎవరికైనా తెలిస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 14446కు ఫోన్ చేసి తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రావణ్ కుమార్, కళాశాల డైరెక్టర్ రేకులపల్లి సుష్మ, డాక్టర్ సింధూజ, ప్రిన్సిపల్ బండారి మలాకర్, శ్రీనివాస్, అధ్యాపక బృందం విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఓపెన్ హౌస్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఔపెన్ హౌస్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ ఎసిపి నర్సింహులు, ఇన్‌స్పెక్టర్ బర్ల అనిల్ కుమార్ హాజరై ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీసుల ఆయుధాల గురించి, అదేవిధంగా ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి అవగాహన కల్పించారు. పోలీసు అమరుల త్యాగాలను వివరిస్తూ ఈ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, విద్యార్థులు కష్టపడి చదువుకొని భవిష్యత్‌లో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులున్నారు.

## గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ను కలిసి టీచర్స్ యూనియన్

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ఎన్నికైన అంతటి అన్నయ్య గౌడ్‌ను ఆయన నివాసంలో పిఆర్‌టియు టిఎస్ శాఖ ఆధ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. గ్రంథాలయాలు జ్ఞాన బండాగారాలని, అనేక విషయాల పట్ల అవగాహన కలిగిస్తాయని, కాలానుగుణంగా వచ్చే మార్పులను అనువయిస్తూ గ్రంథాలయాలు అప్డేట్ కావాల్సిన అవసరం ఉందని, ప్రతి గ్రంథాలయంలో అంతర్జాల సౌకర్యాన్ని కల్పించి, కంప్యూటర్లు అందుబాటులో ఉంచి విస్తృత అధ్యయనానికి తోడ్పడే విధంగా అవకాశం కల్పించాలని చైర్మన్‌ను కోరారు.మిట్టపల్లి యుగేంధర్, సముద్రాల చంద్రమౌళి, జడల సత్యనారాయణ, ప్రసాద్ తదితరులున్నారు.



# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రూటినీని త్వరగా పూర్తి చేయాలి

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**

**- కలెక్టరేట్‌లో ఎల్ఆర్ఎస్ స్క్రూటినీపై సమీక్ష**

*సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 22, ప్రభాతవార్త :*



జిల్లాలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ పట్టణ ప్రాంతాలు, ఇతర గ్రామీణ ప్రాంతాలలో వచ్చిన మొత్తం 42,942 దరఖాస్తులు, వివరాలను మండలాల వారిగా కలెక్టర్ తెలుసుకుంటూ పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ ప్రక్రియ 4 దశల్లో పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్దేశించిందని తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను సర్వే నంబర్ వారీగా సంబంధిత రెవెన్యూ గ్రామం, మున్సిపాలిటీలలో బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన చేసి జిపిఎస్ ద్వారా సదరు భూమి కో ఆర్డినేట్స్ పక్కాగా నమోదు చేస్తూ అదే సమయంలో ఈ భూములు నీటి వనరుల బఫర్‌జోన్, నాలా, చెరువులు, హెరిటేజ్ బిల్డింగ్, డిఫెన్స్ ల్యాండ్ పరిధిలో వస్తుందో లేదో చెక్ చేసి దృవీకరించాలని చెప్పారు. జిల్లాలో పెండింగ్ ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫీల్డ్ లెవల్ సర్వే, ధృవీకరణ ప్రక్రియ దరఖాస్తులు యాక్సెప్ట్ లేదా రిజెక్ట్ పక్కాగా జరగాలని పేర్కొన్నారు. మొదటి దశలో దృవీకరణ పూర్తి చేసుకున్న దరఖాస్తులను నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా...రోడ్డు వెడల్పు ఓపెన్ స్పేస్ తదితర నిబంధనలు లేఔట్‌లో పాటించారా లేదా అనే అంశాలను పరిశీలించి టౌన్ ప్లానింగ్ అధికారి ఆమోదించాలని తెలిపారు. ఎల్ఆర్ఎస్ కింద భూముల క్రమబద్దీకరణకు జనరేట్ ఐన ఫీజు వివరాలు దరఖాస్తుదారులకు తెలియజేసి త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి మండల పరిధిలో పెండింగ్ ఉనన దరఖాస్తులను అధికారులు నిర్దేశిత సమయంలోగా ధృవీకరణ పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, ఇంచార్జి డిపిఓ శేషాద్రి, ఇరిగేషన్ ఈఈ అమరేందర్‌రెడ్డి, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు మీర్జా పసహత్ అలీబేగ్, సంపత్ రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు, ఎంపిఓలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## నవంబర్ 15 నుంచి జాతీయ రహదారి నిర్మాణ పనులు ప్రారంభం

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-సిఎస్ వీడియో కాన్ఫరెన్స్**

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*

మంచిర్యాల-వరంగల్ జిల్లా 4లైన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు పెద్దపల్లి జిల్లాలో నవంబర్ 15 నుంచి ప్రారంభమవుతాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జాతీయ రహదారి 136జి నిర్మాణం పెండింగ్ భూసేకరణ ప్రక్రియపై సంబంధిత జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. మంచిర్యాల-వరంగల్-ఖమ్మం జిల్లాలను కలిపే 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే పెండింగ్ భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని, సేకరించిన భూమిని జాతీయ రహదారుల అథారిటీకి అప్పగించాలని కలెక్టర్లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో రైతుల ఆర్బిట్రేషన్ ప్రక్రియ ద్వారా భూసేకరణ ప్రక్రియ పూర్తి చేస్తున్నామని, ఇప్పటి వరకు పూర్తి చేసిన భూములను జాతీయ రహదారుల అథారిటీకి అప్పగించామని, మంచిర్యాల-వరంగల్-ఖమ్మం నాలుగు లైన్ల హైవే పెద్దపల్లి జిల్లాలో పనులు నవంబర్ 15 నుంచి ప్రారంభమవుతాయని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులున్నారు.




## ఆదివాసి పోరాట యోధుడు గిరిజనుల ఆరాధ్యదైవం కొమురంభీం

**- శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు**

*మంథని - ప్రభాతవార్త*

ఆదివాసీ హక్కుల కోసం పోరాటం చేసి వారి పక్షాన నిలిచిన ఆదివాసీ పోరాట యోదుడు కొమురం భీం వారికి ఆరాధ్యదైవంగా నిలిచాడని రాష్ట్ర శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మంగళవారం కొమురంభీం జయంతి సందర్భంగా అసెంబ్లీ లాంజ్‌లో సీ ్పకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌తో కలసి ఆయన కొమురం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొమురం భీం చేసిన పోరాటాన్ని స్పూర్తిగా తీసుకోవాలని ఆయన చూపిన మార్గంలో గిరిజనులతో పాటు అందరు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ ముదిరాజ్, మండలి ప్రతిపక్షనేత మదుసూదనాచారి, శాసనసభ విప్‌లు ఆది శ్రీనివాస్, రామచంద్రనాయక్, పిఏసి చైర్మన్ ఆరికెపూడి గాంధీ, ఎమ్మెల్యే ఎడమ బొజ్జు, వండలి సభ్యులు బోగారపు దయానంద్, లెజిస్లేటీవ్ సెక్రటరీ డాక్టర్ వి. నరసింహాచార్యులు పాల్గొన్నారు.



## " వార్తా కథనానికి " స్పందించిన మాజీ మంత్రి, ఎంపి ఈటల

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట పట్టణానికి చెందిన బ్రాహ్మణుడు తులసి రఘురాం శర్మ తీవ్ర అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చేరగా వైద్యులు అతని వైద్యానికి రూ. 20 లక్షల ఖర్చు అవుతుందని తెలపడంతో అచేతన స్థితిలో ఉన్న నిరుపేద కుటుంబానికి మాజీ మంత్రి, మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ అండగా నిలిచి వైద్యానికి అయ్యే ఖర్చు మొత్తం తానే భరిస్తానని డాక్టర్లతో చెప్పి వైద్యానికి సహకరించి తన ఉదారతను చాటుకున్నారు. నాడీ వ్యవస్థ లో తీవ్ర ప్రభావం చూపే బిజిఎస్ వ్యాధికి గురై అచేతన స్థితిలో ఉన్న ఆ నిరుపేద కుటుంబం ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తుందని వార్త దినపత్రికలో కథనం ప్రచురితం కావడంతో జమ్మికుంట పట్టణంతో పాటు పలు గ్రామాలకు చెందిన వ్యాపారులు మానవత్వం చాటుకున్న వారికోసం తగినంతా సహాయాన్ని ఫోన్ పే ద్వారా బాధిత కుటుంబానికి అందజేశారు. మోత్కులగూడెం గ్రామానికి చెందిన ఈటల అభిమానులు, బిజెపి శ్రేణులు ఈ విషయాన్ని ఎంపి ఈటల రాజేందర్ కి తెలపడంతో స్పందించిన ఈటల పూజారికి వైద్యం అందించాలని, ఆ మొత్తానికి తానే భరిస్తానని చెప్పి తన ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.


ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు

- సహాయం చేస్తాం... నిండు ప్రాణాలకు కాపాడురాం...

జమ్మికుంట, ప్రభాత వార్త:

# ధాన్యం కొనుగోలుకు పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - ధాన్యం కొనోగులు ఏర్పాట్లపై సమీక్ష**

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*

ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించిన ధాన్యం కొనుగోలుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024-25కు సంబంధించి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్‌తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు సంబంధించి జిల్లాలో పటిష్ట కార్యాచరణతో 300కు పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు. గతానికి భిన్నంగా ఈ సీజన్ నుంచి సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు వేర్వేరు కౌంటర్లు, కాంటాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అన్నారు. ధాన్యం కొనుగోలుకు అవసరమైన మేర గోనె సంచులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. బస్తాలలో నింపిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించేలా రవాణా వ్యవస్థ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రం పరిధిలో ఉన్న గ్రామాలలో సాగు చేసిన ధాన్యం వివరాలు వ్యవసాయ శాఖ నుంచి తీసుకొని దానికి తగిన విధంగా కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిసిఓ శ్రీమాల, డిఆర్‌డిఓ రవీందర్, డిఎం శ్రీకాంత్, డిఎంఓ ప్రవీణ్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులున్నారు.



## నవంబర్ 4 నుంచి టాస్క్ సెంటర్‌లో మొదటి బ్యాచ్

**- ఆసక్తి గల అభ్యర్థులు శిక్షణ కోసం పేరు నమోదు చేసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*

జిల్లాలో ఏర్పాటు చేసిన టాస్క్ కేంద్రంలో మొదటి బ్యాచ్ శిక్షణ తరగతులు నవంబర్ 4వ తారీఖు నుంచి ప్రారంభమవుతాయని, ఆసక్తి గల యువతీ, యువకులు తమ పేర్లను అక్టోబర్ 30లోపు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. టాస్క్ అనేది పరిశ్రమకు నాణ్యమైన మానవ వనరులు, సేవలను అందించే లక్ష్యం పరిశ్రమలకు, అకాడెమియా మధ్య సమన్వయాన్ని తీసుకు రావడానికి తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన లాభాపేక్ష లేని సంస్థని, టాస్క్ పెద్దపల్లి రీజినల్ సెంటర్‌లో నవంబర్ 4 నుంచి మొదటి బ్యాచ్ 2022, 2023, 2024 సంవత్సరంలో డిగ్రీ ఉత్తీర్ణులైన విద్యార్థినీ, విద్యార్థులు శిక్షణ కోసం నమోదు చేసుకోవాలని అన్నారు. విద్యార్థుల నైపుణ్యానికి తగ్గట్టుగా వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈ శిక్షణలో ఇంగ్లీష్, ఇతర టెక్నికల్ స్కిల్స్ పెంచేందుకు దోహద పడుతాయని, శిక్షణ తరువాత ప్లేస్‌మెంట్ డ్రైవ్ చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని, మరిన్ని వివరాలకు 9533308928ను సంప్రదించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.